1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం ఫిబ్రవరి 23, 2025 www.navatelangana.com

శ్రీశైలం సొరంగంలో ప్రమాద ఘటనకు సీపీఐ(ఎం) తీవ్ర దిగ్భ్రాంతి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

శ్రీశైలం సొరంగ మార్గం వద్ద రిటైన్ వాల్ ఒక్కసారిగా కుప్ప కూలిపోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట సమీపంలో ఎడమవైపు సొరంగ మార్గం 14 కిలోమీటర్ల వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. ఇంకా ఎనిమిది మంది జాడ తెలియాల్సి ఉన్నదని తోటి కార్మికులు చెబుతున్నారని పేర్కొన్నారు. అందులో రాబిన్స్ కంపెనీ ఇంజనీర్లు ఇద్దరు, జేపీ కంపెనీ ఇంజనీర్లు ఇద్దరు. నలుగురు కార్మికులు ఉన్నట్టు తెలుస్తుందని పేర్కొన్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ-దేవరకొండ



ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద సంఘటన స్థలాన్ని (నాగర్ కర్నూల్ జిల్లా, దోమలపెంట) నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరథ్ చంద్రపవార్‌లు శనివారం సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రమాదం జరగడానికి గల కారణాలు, తదితర వివరాలను వారు అక్కడ ఉన్న ఇంజనీర్లు, ప్రమాదం నుండి బయటపడ్డ వారితో అడిగి తెలుసుకున్నారు. వారి వెంట దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఏసిపి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సాగర్ అటవీ ప్రాంతంలో మూడోసారి అగ్నిప్రమాదం

- అదుపులోకి తెచ్చిన అటవీ సిబ్బంది

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ అటవీ డివిజన్ పరిధిలో తరచుగా అగ్ని ప్రమాదాలు జరగడం సర్వ సాధారణ అయిపోయింది . ఈ పది రోజుల్లోనే సాగర్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మూడోసారి అగ్నిప్రమాదం జరగడం స్థానిక అటవీశాఖ అధికారులకు సిబ్బందికి సవాల్గా మారింది. ఎండలు మండుతూ ఉండడంతో ఏమాత్రం నిప్పురవ్వ తగిలిన మంటలు చెలరేగుతున్నాయి. ఎండిన గడ్డి బాగా పెరిగి ఉండడంతో క్షణంలో ఎకరాలకు ఎకరాలు మంటలకు ఆహుతి అయిపోతున్నాయి. శనివారం నాడు సైతం నాగార్జునసాగర్ అటవీ డివిజన్ నెల్లికల్లు అటవీ విభాగంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి . శనివారం మధ్యాహ్నం 3: 30 ప్రాంతంలో అటవీ ప్రాంతానికి పక్కనే ఉన్న వ్యవసాయ



భూమిలో చెత్తను తగలబెట్టడంతో గాలికి ఎగిరి వచ్చిన నిప్పు రవ్వలు అటవీ ప్రాంతంలో పడడంతో అవి రాజుకొని మంటలు చెలరేగి వందల ఎకరాలలో వ్యాపించింది. సమాచారం అందుకున్న స్థానిక అటవీశాఖ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకొని సుమారు మూడు గంటలు పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చి ఆర్పేశారు. పది రోజులలో సాగర్ అటవీ ప్రాంతంలో మూడుసార్లు అగ్ని ప్రమాదాలు జరగడం పై అటవీశాఖ ఉన్నతాధికారులు దృష్టిపెట్టి తమ సిబ్బందిని ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉంచాల్సిన అవసరం ఉంది. మూడుసార్లు జరిగిన అగ్ని ప్రమాదాలు జనవాసాలకు దగ్గరగా, రహదారులకు దగ్గరగా జరగడంతో సమాచారం అటవీశాఖ సిబ్బందికి చేరవేయడం వీలైంది. అటవీ ప్రాంతంలో చాలా లోపల ఇటువంటి ప్రమాదాలు జరిగితే నష్టం తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ విషయంలో ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

24న జర్నలిస్టుల నిరసన

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పిలుపు
- సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్షులు ఎండీ అయూబ్ తెలిపారు. స్థానికంగా శనివారం ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. వెంకన్న,మనోజ్ లతో పాటు ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24న కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి జర్నలిస్టులంతా హాజరుకావాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదన్నారు. దీంతో జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. 24న జరిగే చలో కలెక్టరేట్ కు జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు ఖాజా హమీదోద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకన్న, మనోజ్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు మహేష్, జిల్లా నాయకులు ఖాజా నాజిమోద్దీన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, నక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలను తరలిస్తున్నా...పట్టించుకోరా



- ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-హాలియా

కృష్ణా జలాలను తరలిస్తున్న పట్టించుకోరా అని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు శనివారం హాలియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత గతంలో ఎన్నడు లేనటువంటి విధంగా నాగార్జునసాగర్ డ్యాం మీద సిఆర్పిఎఫ్ బలగాలను పెట్టి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయాలు జరగటం.పరిపాలన మీద అనుభవం లేనటువంటి ముఖ్యమంత్రి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తావుంది అన్నారు మంత్రులకు కూడా ఆయా శాఖలపై విషయ పరిజ్ఞానం లోపించటం బాధాకరమని అన్నారు .ముఖ్యంగా కృష్ణ జలాల విషయంలో రాష్ట్ర పునర్విభజన జరిగినప్పుడు, ఆంధ్ర ప్రాంతానికి ఎంత, తెలంగాణ ప్రాంతానికి ఎంత అని తాత్కాలిక ఒప్పందం చేశారు. దాన్ని ఉల్లంఘించి ఈరోజు ఆంధ్ర ప్రాంతం వారు కేంద్ర ప్రభుత్వం సహకారంతోటి కెఆర్ఎంబి ని మధ్యపెట్టి, నీటిని తీసుకుపోవటం జరుగుతుందని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరొచ్చినట్టు, వ్యవహరిస్తున్నది. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి మరియు మా జిల్లా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గారు ప్రెస్ మీట్ లో ఈ అంశాన్ని లేవనెత్తిన తర్వాత ఈ ప్రభుత్వం అప్పటికప్పుడు లేఖ తయారుచేసి కెఆర్ఎంబి కి పంపించడం జరిగింది. కెఆర్ఎంబి మీటింగ్ ఏర్పాటు చేస్తే,ఆంధ్ర ప్రాంతం వారు వాయిదా వేయమంటే మీటింగును వాయిదా వేయడం జరిగింది.ప్రస్తుతం కూడా 11 వేల క్యూసెక్కుల నీరు ఆంధ్ర ప్రాంతానికి వెళ్తూనే ఉన్నాయి. చంద్రబాబు తొత్తుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. మన జిల్లాకు నీటిపారుదల శాఖ మంత్రి ఉన్న,నీటి కష్టాలు తప్పడం లేదు.టిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సమస్యలపై మాట్లాడే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ బిజెపిలకు లేవన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో 'ఫ్యామిలీ బ్లూమ్'

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు తెలియజేయడానికి పట్టణంలోని విద్యా నగర్ కాలనీలో గల శ్రీచైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ స్మార్ట్ లివింగ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు నమస్కరించి పుష్పాలతో పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసుమ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించడం మంచి సాంప్రదాయమని అన్నారు. ఫ్యామిలీ బ్లూమ్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం అనేది అత్యున్నత కార్యక్రమమని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ఆటలలో ప్రావీణ్యం కనపరిచి విజేతలుగా నిలిచారు. అనంతరం ప్రిన్సిపాల్ కుసుమ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య డీజీఎం సుధాకర్. ఆర్ఐ సుజిత. కోఆర్డినేటర్ నాగేంద్ర. డీన్ నాగరాజు. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

కొరివి శివరాం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు కొరివి శివరాం జన్మదిన సందర్భంగా శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

కాకతీయ పాఠశాలలో ఘనంగా విద్యా సంబురాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని కాకతీయ పాఠశాలలో నర్సరీ నుంచి 5వ తరగతి విద్యార్థులు తమ నైపుణ్యాలతో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, ప్రస్తుత పరిస్థితులకు మీద వివిధ రకాలైన తమ బోధనా పాఠ్యాంశాలలోని అంశాలతో ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారని పాఠశాల డైరెక్టర్ చీదళ్ల వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమానికి చెన్నాయిపాలెం గెజిటెడ్ హెచ్ఎంయు. సైదిరెడ్డి, ఉపాధ్యాయులు ఎం.నర్సింహాస్వామి, జి.నర్సింహాలు పాల్గొని మాట్లాడుతూ సృజనాత్మకతతో కూడిన విద్యా విలువలు పిల్లలో అంతర్లంగా దాగి ఉన్ననైపుణ్యాలను బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలో గల డాక్టర్స్ కాలనీ భవ్యశ్రీ హాస్పిటల్ సమీపంలో గల నాలా పూడిక తీయుటకు మురుగు నీటిని దారి మళ్లించారు. ఈ మురికి నీరు నాలాలో నిండి పోయి దుర్వాసన, దోమలు, ఈగలు వచ్చి రోగాల పాలయ్యే ప్రమాదం ఉందని కాలనీ వాసుల అభ్యర్థన మేరకు మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ కాలనీలో పర్యటించి పరిస్థితులు తెలుసుకొని సత్వర చర్యలు చేపట్టారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయునట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కాలనీవాసులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కడారి అనిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సామ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లింగమంతుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో శ్రీ లింగమంతుల స్వామి, గంగాభవాని, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు, పెద్ద గొల్ల కుర్ర ఎల్లయ్య, గుడి అధ్యక్షుడు గొడేటి సైదులు, నాయకులు బచ్చుపల్లి భుజంగరావు, బుల్లెద్దు లక్ష్మయ్య, బచ్చుపల్లి పద్మా రవీంద్రరావు, చింతల శ్రీను యాదవ్, పూల శ్రీకాంత్ , పోలగోని రాములు, నాగయ్య, కట్ట ధనరాజ్ పాల్గొన్నారు.

ఎంజీయూ వసతి గృహాల్లో చపాతి డవ్ మిషన్ల ఏర్పాటు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ వసతి గృహాల్లో విద్యార్థులకు త్వరితగతిన అల్పాహారం అందించేందుకు చపాతి డవ్ మిషన్లను సమకూర్చినట్టు హాస్టల్స్ డైరెక్టర్ డా దోమల రమేష్ తెలిపారు. వార్డెన్లు సిబ్బందితో కలిసి నూతన పరికరాలను శనివారం ప్రారంభించారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు సాగర్ బీసీ గురుకుల పాఠశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు .ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం బీసీ గురుకుల పాఠశాల లో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు 239 విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయబోతున్నట్లుగా తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు నిర్వహిస్తామని అభ్యర్థులు 10 గంటలకు నుంచి పరీక్షలకు అనుమతిస్తామని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు అవసరమైన సామగ్రిని మాత్రమే తెచ్చుకోవాలని సూచించారు.

వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- మండల్ లీగల్ సర్వీస్ చైర్మెన్ మంజుల సూర్య వార్

నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల్ సీనియర్ సివిల్ సర్వీస్ చైర్మన్ కుమారి మంజుల సూర్యవర్ ఆకాంక్షించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి ఎలాంటి వ్యసనాలకు, దురల వాట్లకు లోను కాకుండా ముఖ్యంగా గంజాయి, గుట్కా, సిగరెట్లు, మద్యానికి లోను కావొద్దన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చామల



మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శంభయ్య, అడ్వకేట్స్ బి. ప్రకాష్ రావు, వి. వెంకన్న, పి. పాపయ్య ఆధ్యాపకులు మద్దెల శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ.యాదగిరి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్లగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ కో-ఆర్డినేటర్ ఎం.సరిత తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్, పీజీ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్ , డిటిపి, అదేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ ట్రైల్స్ డిజైనింగ్, కుట్టు మిషన్ తదితర కోర్సులలోలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 24 నుంచి నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ,విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని, అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

ఎన్‌వీఆర్ ఫౌండేషన్ గేమ్స్‌లో శాస్త్ర విద్యార్థుల విజయం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఎన్‌వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్-14 విభాగంలో పట్టణంలోని శాస్త్ర పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించినట్లు, అదేవిధంగా అండర్-17 విభాగంలో తమ పాఠశాల ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల స్కూల్ చైర్మన్ ఎం.చంద్రశేఖర్, కరస్పాండెంట్ పి. శ్రీ ధర్‌రెడ్డిలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందచేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను మాజీ కౌన్సిలర్లు రుణాల్‌రెడ్డి, రామకృష్ణ, రవినాయక్, ఉపాధ్యాయులు అభినందించారు.

శిష్య పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని శిష్య పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా, అధికారులుగా, 'ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా పలు పాత్రలను చక్కగా పోషించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను బయటకు తీసే విధంగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుందర్ రాజ్ యాదవ్, పూల రవీందర్‌కు బీసీ సంక్షేమ సంఘం మద్దతు

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు సుందర్‌రాజ్‌యాదవ్, పూల రవీందర్‌లకు బీసీ సంక్షేమ సంఘం మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ, రాష్ట్ర ఉద్యమ నేత, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ తెలిపారు. శనివారం స్థానికంగా వారు విలేకర్లతో మాట్లాడారు. మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీలను కోరుతు. టీచర్లు అందరూ కూడా సమాజంలో మార్పు చేసే దిశలో ఉన్న మీరు రాబోయే తరాల బీసీ సమాజానికి మార్గదర్శులు అవుతారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు యాదవ్, యాదవ విద్య వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు, బి సి యువజన అధ్యక్షులు మునస ప్రసన్న కుమార్, యాదవ విద్య వంతుల జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సతీష్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్, కేశబోయిన మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో గత ఆరు రోజులుగా ఎన్విఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన ఫైనల్ పోటీల్లో సీబీ.కె, ఎన్వి ఆర్ జట్ల మధ్య హోరాహోరీ పోటీలో చివరికి సిబికే జట్టు కప్పును కైవసం చేసుకుంది, ద్వితీయ బహుమతిగా ఎన్విఆర్ టీం నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. స్నేహభావం అలవరుడుతోందని అదేవిధంగా యువత తప్పుదారి పడకుండా సన్మార్గంలో నడవడానికి క్రీడలకు దోహదం చేస్తాయన్నారు. గుమ్మిత వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు గుమ్మిత నవీన్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీసు, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ ,బెస్ట్ ఫీల్డర్ లకు వారి సొంత ఖర్చుతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వీరికి ప్రతి ఒక్కరికి 2000 రూపాయలను, క్రికెట్ బ్యాట్, బూట్లను ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ ఫౌండేషన్ అధినేత, పట్టాన కాంగ్రెస్ అధ్యక్షుష్ణు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ చిలుకూరి బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్లు రవి నాయక్, జానీపాషా, ముదిరెడ్డి నర్సిరెడ్డి, గౌట్ హై స్కూల్ హెడ్ మాస్టర్ దిరావత్ ధర్మానాయక్, ఇన్చార్జీలు ధీరవత్ రమేష్ నాయక్, ఆంగోత్ చక్రినాయక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, ఫౌండేషన్ సభ్యులు ఆదోత్ అశోక్ నాయక్, గడగోజు ఆశోకచారి, గుడిపాటి కృష్ణ, మహేశ్వరపు అనిల్ కుమార్, ధనావత్ నాగు నాయక్ , దాసరి భీమేష్, కొమ్ముకోటి , ఎస్.కె మస్తాన్ , సింగం శ్రీధర్ , నాయిని లక్ష్మణ్, ప్రశాంత్, మహేష్, గని, నాని, రవి, నవీన్, రమేష్, రేవంత్, మనోజ్, శేరియాజ్ మనీ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలతో మానసిక వికాసం

- ఎంఈఓ వల్లపట్ల పద్మ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



పాఠశాల గ్రంథాలయాలలో ఉన్న పుస్తకాలను విద్యార్థులు చదివి మానసిక వికాసం చెందాలని కనగల్లు మండల ఎంఈఓ వల్ల పట్ల పద్మ కోరారు. శనివారం మండలంలోని చర్ల గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రచయిత, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రచించిన బంతిపూలు, బహుమతి, మొలకలు, మాలిమి వంటి బాల సాహిత్య పిల్లల కథల పుస్తకాలను అందించడం అభినం దనీయమన్నారు. ఒక మంచి పుస్తకం పఠించడం ద్వారా ఎంతో మానసిక ఆనందం కలుగుతుందని, పుస్త కాలను చదివే అలవాటు మరింతగా పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఎం.రాంబాబు, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, కత్తుల మల్లేశం, మధుసూదన్, నరేందర్ రెడ్డి, అన్సారి, నహీదా షమీం, రఘునాథ రెడ్డి, నరేష్, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుమారున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని వట్టిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు కుమారుడు పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్లి పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.అనంతరం ఎడ్ల శ్రీరాములును పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చాడు. భగవంతుడి దయవల్ల పవన్ ఆరోగ్యం కుదుట పడుతున్నదని ఎలాంటి ఆందోళన చెందవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చాడు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ,సహకార సంఘం చైర్మన్ బాలం నరసింహ, సీనియర్ నాయకులు రామిడి వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఊరుపక్క సరితానగేష్, మాజీ సర్పంచులు చెరుకు లింగంగౌడ్, ఐలి లక్ష్మీనరసింహ గౌడ్, మలిగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు.

చదువు ప్రాముఖ్యతను అలవర్చుకోవాలి



నవతెలంగాణ-చండూరు

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలతో పాటు గురుకుల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ఈ మెటీరియల్ రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే విద్యార్థికి సులభమైన పద్ధతిలో ఉండే విధంగా రూపొందించబడిందని విద్యార్థులు మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. విద్యతో పాటు ఇతర రంగాల్లో కూడా నైపుణ్యతను పెంపొందించుకొని లక్ష్యం వైపు పయనించాలని ఆడపిల్లలంటే తక్కువ అనేదానికి స్వస్తిఫలకాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఎస్ఓ మంజుల, సివిల్ ఇంజనీర్ భూతరాజు ధనలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

- టీడీపీ అధ్యక్షులు నాతాల రాంరెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ నుంచి తరిమేస్తామని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ నియోజకరవ్గ అధ్యక్షులు నాతాల రాంరెడ్డి అన్నారు. వ్యాఖ్యలు నిరసనగా శనివారం స్థానిక వానిజ్య భవన్ సెంటర్లో ధర్నా నిర్వహించి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. పదేండ్లు మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి తన హుందాతనాన్ని మరచి మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ ధరావత్ వెంకన్న, నియోజకవర్గం టిడిపి నాయకులు రవి నాయక్,శెట్టిపల్లి సైదులు, ఏర్పుల లింగయ్య, కలపట్ల వెంకన్న, గోవిందా చారి,నకిరేకల్ వీరారెడ్డి, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతితోనే అధిక దిగుబడులు

నవతెలంగాణ-మునగాల



వరి లో డ్రం సీడర్ లేక వెదజల్లే పద్ధతులతో అధిక దిగబడులు పొందవచ్చని కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త డి.నరేష్ తెలిపారు.శనివారం మండలంలోని మాధవరం గ్రామంలో ఐసీఏఆర్ భారతీయ వరి ప రిశోధన సంస్థ,రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారీపై చీడ పీడల సమస్య,నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. నేరుగా వరి విత్తనం ద్వారా కూలీల సమస్యను అధిగమించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవీకే ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి బుంగారాజు, యంగ్ ప్రొఫెషనల్ జి.సంతోష్, రైతులు అరవింద్, సురేందర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, సత్యనారాయణ, దిలీప్‌రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికలు రూపొందించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మున్సిపాల్టీ లో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రణాళికలు రూపొదించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ,మిషన్ భగీరథ (గ్రిడ్),ఇంట్రా , పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ అధికారులు ,48 వార్డు ల నీటిసరఫరా లైన్ మెన్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో జి.ఎల్.యస్.ఆర్, ఈ.ఎల్.యస్.ఆర్ ట్యాంక్ ల వారీగా జరుగుచున్న పంపింగ్ , రా వాటర్ పంపింగ్ వివరాలను వార్డుల వారీగా వున్న నీటి సమస్యలను లైన్ మెన్ లను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లైన్ మెన్లు మాట్లాడుతూ వార్డ్ లలో ఉన్న జంక్షన్లు కలిపి నీరు ప్రెషర్ ఎక్కువ ఇవ్వాలన్నారు. అదేవిధంగా పాత పైపు లైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు వేయాలని, లీకేజీలుకు మరమ్మతులు చేపించాలని కోరారు. విలీన గ్రామాలలో మిషన్ భగీరథ నీరు సరఫరా చేయు ప్రాంతాలలో గ్రిడ్ వారు నిర్మాణం చేసిన వాటర్ ట్యాంక్‌లులో ప్రెషర్ వల్ల నీరు ట్యాంక్ లకు ఎక్కకుండా నిరూపయోగంగా ఉన్నాయని తెలిపారు. పట్టణంలో ప్రజలు తమ ఇండ్లలో నల్లాలకు నేరుగా మోటార్లు పెట్టటం వల్ల కొన్ని గృహాలకు నీరు సరఫరా కావడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ, మున్సిపల్ ఇంజనీర్లు సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ 20రోజులలో సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా జంక్షన్లు కలపాలని అధికారులని ఆదేశించారు. ప్రతి 15 రోజులకొకసారి వాటర్ టెస్టింగ్ చేయించి రిపోర్ట్ సమర్పించాలన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ ,పబ్లిక్ హెల్త్ ఇఇ గిలకత్తుల సత్యనారాయణ,ఇంట్రా ఇఇ కరుణాకర్ రెడ్డి,గ్రిడ్ ఇఇ శ్రీనివాసరావు, మున్సిపల్ ఇఇ యం.కిరణ్ ,డి.ఈ లు సత్యారావు,ఎ.ఇ లు తిరు మలయ్య,నరేందర్,రాజిరెడ్డి, రత్నప్రసాద్,సమ్మి,వేణు పాల్గొన్నారు.

పంపిణీకి నోచని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు



- తుప్పపట్టిన తలుపులు
- పశువుల కొట్టంగా మారిన తీరు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

నవతెలంగాణ-నూతనకల్

గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో భాగంగా తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ ప్రత్యేక కృషితో మండల పరిధిలోని చిల్పకుంట్ల బిక్కుమల్ల పెద్దనేమిల గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించారు కానీ బికిమల్ల పెదనేమిల గ్రామాలలో కనీసం పిల్లర్ల స్థాయికి పోకముందే గుత్తేదారులు విరమించుకోవడం జరిగింది కానీ చిల్పకుంట్ల లో స్థానికుడైన మాజీ జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి కృషితో గుత్తేదారులతో లక్షల రూపాయలు వెచ్చించి సుమారు 32 ఇండ్ల నిర్మాణం పూర్తి చేయించారు. పూర్తి అయిన వెంటనే గ్రామ ప్రజలకు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహించి జాప్యం జరగడంతో ఎన్నికల కోడ్ వచ్చే సమయానికి అనధికారికంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కానీ అధికారికంగా లబ్దిదారుల పేర్లు ప్రకటించి లబ్దిదారులకు అప్ప చెప్పకపోవడం వల్ల ఇప్పటికీ పంపిణీకి నోచుకోలేక పోయాయి. ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంతో గత ప్రభుత్వ నిర్మించిన ఇల్లు తలుపులకు చెదల పట్టి శిథిల అవస్థకు చేరుకొన్నాయి. కొంతమంది గ్రామ ప్రజలు తమ గేదెలలో కట్టేసుకుంటానికి పశువుల పాకగా వినియోగిస్తున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది ,కార్యదర్శి ప్రభుత్వ భవనాల పరిరక్షణలో పూర్తిగా విఫలమై గేదెలు కట్టేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం .ఇప్పటికైనా అధికారుల స్పందించి నిర్మాణం చేపట్టిన ఇళ్లను పరిరక్షించి లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని ఇళ్ళు లేని నిరుపేదలు ప్రభుత్వ అధికారులను కోరుకుంటున్నారు.

అధికారులు స్పందించే వెంటనే పంపిణీ చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం



గత ప్రభుత్వం నిర్మించిన ఇల్లు శిథిలావస్థకు చేరాయని వాటిని అర్హులైై లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిప క్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రహత కలిగిన భూమిలేని నిరు పేదలకు ఇండ్లు పంపిణీ చేసి వారికి అప్ప చెపుతామని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.

యాసంగి సాగుకు శ్రీరామ్ సాగర్ నీళ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

యాసంగి సాగు కు శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా విడుదల అయిన నీటిని చివరి ఆయకట్టు కింద ఉన్న పెన్ పహాడ్ మునగాల మండలాలకు సుమారు 20వేలు ఎకరాలకు సకాలంలో నీటిని అందించడంలో ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలం కావడం వల్ల పెన్ పహాడ్ మునగాల మండలాలకు చెందిన రైతాంగం తీవ్రంగా నష్ట పోతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెన్ పహాడ్ మునగాల మండలాల గ్రామాలకు చెందిన రైతులు గత వారం రోజులు నుండీ కంటికి నిద్ర లేకుండా రాత్రులు కాపలా కాస్తున్న కానీ అత్మ కూరు మండలం కోటి నాయక్ తండ దగ్గర, చివ్వెంలా మండలము కాశీమ్ పేట్ దగ్గర ఉన్న పెద్ద కాలువ దగ్గరా నీటిని క్రిందికి రాకుండా ఆయా గ్రామాల్లోని రైతులు తూములు మూసి వేస్తున్నారని దీంతో నీటిసరఫరా కాకుండా అడ్డు కుంటున్నారన్నారు. ఎండిపోతున్న పంటకు ప్రతీ ఎకరానికి 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, నీటి సరఫరాను అందించడంలో నిర్లక్ష్యం వయిస్తున్న ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని నెమ్మాది డిమాండు చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టరు రాంబాబు గారికి, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు నెమ్మాది ఫీరయ్య, నెలమర్రీ మాజీ ఎంపీటీసీ సభ్యులు శివాజీ, లాల్, రాములు, గోపి, సుధాకర్, గుర్రం వెం కటరెడ్డి, రవి, సీతారాం నాయక్, గాంధీ, చంద్రు, అర్మోజీ,వెంకన్న, పాల్గొన్నారు.

మిర్చి క్వింటాల్‌కు రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మిర్చి క్వింటాల్‌కు రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, రైతుసంఘం నాయకులు ఎల్లావుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్డిఓ శ్రీనివాసులుకు ఈ విషయమై వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన మిర్చి రైతులను ఆదుకోవాలన్నారు. మిర్చి పంట పెట్టుబడులు ఎకరాకు రూ.1.80 లక్షల నుండి రూ.2లక్షల వరకు వస్తుందన్నారు. దిగుబడి మాత్రం 10, 12 క్వింటాళ్ల మాత్రమే వస్తుందని.మిర్చి మార్కెట్లో ధర రూ.10వేల నుండి రూ.12వేలు మాత్రమే పలుకుతుందన్నారు. దానివల్ల రైతులు పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు సూచిస్తుంటాయన్నారు. ప్రభుత్వాలు చెప్పిన విధంగా వరి కాకుండా ఇతర వాణిజ్య పంటలు వేసిన సమయంలో కనీసం వాటికి మద్దతు ధర కల్పించడం లేదని విమర్శించారు. మిర్చి రైతుల్లో ఎక్కువ శాతం కౌలుదారులే ఉన్నారన్నారు.వారు ప్రయివేట్ అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టారని, వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, జక్కుల రమేష్, జడ వెంకన్న, ఎల్లావుల రమేష్, కుడి తొట్టిస్వామి బంటు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లాభాపేక్ష లేకుండా సమాజ సేవ చేసే వ్యక్తి అరిఫ్

- ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

తనకు వచ్చిన లాభంలో సగం పేద ప్రజల సేవకు వినియోగిస్తూలాభాపేక్ష లేకుండా సమాజ సేవ చేసే వ్యక్తి అరిఫ్ అని ఎఐసిసి సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి లు అన్నారు.శనివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆరిఫ్ మెటల్ అండ్ స్టీల్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ ఇండస్ట్రీని వారు ప్రారంభించి మాట్లాడారు. వినియోగ దారుల అభిరుచికి తగినట్లుగా స్టీల్ రైలింగ్ ఇండస్ట్రీని ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఇంట్లో స్టీల్ రైలింగ్ డిజైనింగ్ లో ఆరిఫ్ పనితనం కనిపిస్తుందని పేర్కొన్నారు. కొత్తగూడెం బజార్ కు చెందిన ఆరిఫ్ జీవితంలో ఎంతో కష్టపడి ఈ స్థాయికి రావడంతో పాటు తనతో మరో వంద మందికి పని కల్పించడం హర్షణీయమని పేర్కొన్నారు. నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా 40 ఏళ్ల అనుభవంతో ఆరీఫ్ పనితీరు ఉంటుందని అన్నారు. మహానగరాలకు దీటుగా నివాసాలలో ఏర్పాటు చేసుకునే మెటల్, స్టీల్ ఫ్యాబ్రికేషన్ కు సంబంధించి అధునాతన డిజైన్లతో నూతన ఇండస్ట్రీని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. పట్టణ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోలగాని బాలు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ఆరిఫ్ స్టీల్ ఇండస్ట్రియల్ నిర్వాహకులు ఆరిపోద్దిన్, ఆర్గనైజర్ షేక్ అహ్మద్ అలీ, మీరా భాష, కమురుద్దీన్, దండ వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



పేదలకు 'డబుల్'ఇండ్లు ఇచ్చే వరకు పోరాడ్తాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి ఇచ్చేవరకు పోరాడ్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం ఆ పార్టీ బృందం మండలంలోని సీతారాంపురంలో డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయన్నారు.వెంటనే వాటికి మరమ్మతులు చేసి అర్హులకు ఇవ్వాలని కోరారు.ఇప్పటికీ డబుల్ బెడ్రూం ఇండ్లను పేదలకు ఇవ్వకపోవడం దారుణమన్నారు.ముగ్గురు కాంట్రాక్టర్లు మారారే తప్ప డబుల్ ఇండ్లు పూర్తి కాలేదన్నారు. కంపచెట్లతో శిథిలమయ్యే పరిస్థితి ఉందన్నారు. సీతారాంపురం గ్రామంలో ఒక్క ఇంట్లో ముగ్గురు, నలుగురు జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, మండల కమిటీ సభ్యులు మాదూరి నరసి ంహాచారి, వెల్లంశెట్టి వీరస్వామి, తంగేళ్ల గోపరాజు, సైదమ్మ, ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలు భాస్కర్, జి. ఉష, రుతమ్మ, మంగళపల్లి వెంకటమ్మ, చిలక మారుతి, చిలక సైదులు, పిట్టల యాదమ్మ, ఒగ్గు నాగమణి, గునికంటి లక్ష్మమ్మచిలక సావిత్రి, చిలకపిన్నమ్మ, మణెమ్మ, మేకపోతుల వీరస్వామి, తురక శ్రీను, బుచ్చయ్య, కనకయ్య, తురకమట్టయ్య, జైరాచంద్రయ్య,సామ్రాజ్యం,సురేష్, లక్ష్మమ్మ ప్రవీణ్, ఎలకరాజు, కొండలు, రమేష్, కనకయ్య, చంద్రయ్య, మట్టయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం పరిశీలన



నవతెలంగాణ-నూతనకల్

ఈనెల27 న జరిగే ఎమ్మెల్సీ (టీచర్స్) ఎన్నికలకు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని 143ను శనివారం తహసీల్దార్ శ్రీనివాసరావు పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు వారి వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

పార్టీలన్నీ బీసీల వైపే...



- లైన్ ఏదైనా అన్ని పార్టీల దృష్టి బీసీలపైనే
- స్థానికసంస్థల్లో ఓటు బ్యాంకు తిప్పలు
- కులగణన, వర్గీకరణ అంశాలతో కాంగ్రెస్

నవతెలంగాణ-కోదాడటౌన్

ఉన్న మాటే చెప్పుకోవాలి... ఒకప్పుడు బీసీ కులాలు అంటే కలగోరు గంప అనేవారు..అంటే ఆ మాటకు అర్థం రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం బీసీలే ఉన్నారు. కానీ ఇక్కడ వారు కులాల ప్రతిపదికన విడివిడిగా ఉండడంతో అది పాలకులకు కలిసి వచ్చింది. వారిని విడదీసి విభజించి పాలించడం అనవాయితీగా మారింది.. కానీ బీసీలలో కూడా విజ్ఞావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు వెలుగులోకి వచ్చారు.దీంతో తమ అస్తిత్వాన్ని తమ బలాన్ని బీసీలకు చేరవేయడంలో పూర్తిస్థాయిలో విజయవంతమయ్యారు.ఇప్పుడు ఎక్కడ చూసినా బీసీలు ఒకటిగా ఏకమై మాకు రావాల్సిన వాటా మాకు ఇవ్వండి అంటూ నినదిస్తున్నారు.జనాభాలో అత్యధికంగా బీసీలమే ఉన్నాం. కానీ మాకు రాజ్యాధికారం ఎందుకు లేదంటూ మాకు ఎందుకు తక్కువ అవకాశాలు ఇస్తున్నారంటూ యువత ప్రశ్నించే స్థాయికి బీసీ ఐక్యత చేరింది. ఇప్పుడు మేము కలగోరు గంప కాదు కలిసి మా హక్కులను సాధించే సైన్యం అంటూ ముందుకు సాగుతున్నారు. దీంతో ప్రభుత్వం బీసీల వైపు దృష్టి సారించింది. వారికి దక్కాల్సిన రిజర్వేషన్ ఇచ్చేందుకు పూర్తిస్థాయిలో సిద్ధమైంది ఆ దిశగానే సర్వే మొదలుపెట్టింది. సర్వేలో కూడా మాకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని బీసీలు గర్జించడంతో తిరిగి ప్రభుత్వం మరలా సర్వేకి పునుకుంది. దీంతో పూర్తిస్థాయిలో బీసీలకు న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయంటూ మేధావులు అభిప్రాయపడుతున్నారు. వారికి దక్కాల్సిన వాటా వారికి దక్కే అవకాశం ఉందంటూ పేర్కొంటున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పుడు బీసీ అంశంపైనే దృష్టి పెట్టాయి.రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే వివరాలను వెల్లడించడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇది కీలకమైన అంశంగా మారింది.

ప్రభుత్వంపై బీఆర్ఎస్ మాటల దాడి

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేజారిపోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని చేదు అనుభవాన్ని ఎదుర్కోవడంతో స్థానికసంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సకల ప్రయత్నాలు చేస్తున్నది. ప్రభుత్వం చెప్పుకుంటున్న కులగణన తప్పుల తడక అని బీసీ నేతల ద్వారా విమర్శలు గుప్పిస్తున్నది. ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేయాలనుకుంటున్నదని,అందుకే తక్కువ చేసి చూపిస్తున్నదని, 42శాతం రిజర్వేషన్ హామీ నుంచి పక్కకు తప్పుకోవాలనుకుంటున్నదని ఆరోపిస్తున్నారు. కులగణన ప్రక్రియ కాంగ్రెస్‌కు అడ్వంటేజ్‌గా మారకుండా తనదైన శైలిలో బీసీలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది.

బీసీ సీఎం ఎజెండాతో బీజేపీ పక్కాప్లాన్

అసెంబ్లీ ఎన్నికలకంటే ముందే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్... స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ హామీతో పాటు కులగణన చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది. దాదాపుగా అదే సమయంలో బీజేపీ.. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తినే సీఎం చేస్తామని ప్రకటించింది. బీసీలకు పార్టీ ప్రాధా న్యం ఇస్తుందని, స్టేట్ చీఫ్ బాధ్యతలను బండి సంజయ్ (బీసీ)కి అప్పజెప్పిందని, ప్రధాని కూడా బీసీ కులానికి చెందినవారేనని ఉదహరించింది. రాష్ట్రంలో బీసీ జనాభా ఎక్కువగా ఉండడంతో ఆ ఓట్ బ్యాంక్ పాలిటిక్స్ వ్యూ హాన్ని రూపొందించుకున్నది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీ రాగాన్ని ఎత్తుకోవాలని నిర్ణయించింది.

గత స్థానికసంస్థలలో సత్తా చాటిన బీసీలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2019లో చివరిసారిగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం సర్పంచ్ పదవుల్లో 40శాతం బీసీ సామాజికవర్గాల నాయకులు గెలుపొందారు.ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,730 గ్రామ పంచాయతీలకు 687 పంచాయతీల్లో సర్పంచులుగా బీసీనేతలు గెలుపొందారు. 497 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులు బీసీలకే రిజర్వ్ కాగా, మరో 190 జనరల్ స్థానాల్లోనూ బీసీ అభ్యర్థులు పోటీపడ్డారు.

జనరల్ స్థానాల్లోనూ..

స్థానిక సంస్థల్లో అధికసంఖ్యలో సీట్ల కైవసం గత ఎన్నికల్లో సత్తా చాటిన బీసీ నాయకులుపొందారు. జనరల్ స్థానాల్లో నల్లగొండ జిల్లాలో 79. మంది, సూర్యాపేటలో 52 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 59 మంది సర్పంచులుగా విజయం సాధించారు. సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లోనే జనరల్ స్థానాల్లో ఎక్కువమంది బీసీలు సర్పంచులుగా గెలుపొందారు.

ఎంపీటీసీ స్థానాల్లో 35శాతం దక్కించుకున్న బీసీలు

ఉమ్మడి జిల్లాలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గస్థానాల్లోనూ జనరల్ కేటగిరీలో బీసీలు గణనీయంగా సీట్లు దక్కించుకున్నారు.మొత్తం సీట్లలో 35శాతం బీసీలు గెలుపొందారు. మొత్తం ఉమ్మడి జిల్లాలో 718 ఎంపీటీసీ స్థానాలకు 251 మంది బీసీ నాయకులు విజయం సాధించారు. ఇందులో బీసీ రిజర్వేషన్ స్థానాలు 161 అయితే, మిగిలిన 90 జనరల్ సీట్లలో బీసీలు గెలుపొందారు. జనరల్ కేటగిరీలోని ఎంపీటీసీస్థానాల్లో అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో 50మంది, నల్లగొండలో 28 మంది, యాదాద్రి భువన గిరిలో 12మంది ఎంపీటీసీగా గెలిచారు.

జెడ్పీటీసీ స్థానాల్లో 25శాతం సీట్లలో విజయం

జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులుగా మాత్రం బీసీనాయకులు జనరల్ స్థానాల్లో పరిమితంగానే పోటీచేశారు. మండల స్థాయిలో నియోజకవర్గ ముండడం, ఖర్చు భారీగా పెట్టాల్సిరావడం, పార్టీల్లో సైతం ఓసీ అభ్యర్థులను నిలువరించి బీఫాంలు దక్కించుకోలేకపోవడం వంటి కారణాలతో జెడ్పీటీసీలుగా పోటీచేసే విషయంలో రిజర్వ్‌స్థానాల్లో తప్ప జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు దూకుడు ప్రదర్శించలేకపోయినట్లు రాజకీయపార్టీల నేతలు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో పరిశీలిస్తే మొత్తం 71 జెడ్పీటీసీలకు గాను బీసీ అభ్యర్థులు 25శాతం మేర అంటే 18సీట్లలో విజయం సాధించారు. బీసీ రిజర్వ్ సీట్లు 11కి అదనంగా జనరల్ సీట్లలో మరో ఏడుగురు అభ్యర్థులు గెలుపొందారు. అదేవిధంగా జనరల్ స్థానమైన త్రిపురారంలో ఎస్టీ అభ్యర్థి భారతీనాయక్ విజయం సాధించడం గమనార్హం.ఈ క్రమంలోని రాబోవు స్థానికసంస్థలలో కూడా బీసీలు తమకు రావాల్సిన వాటా తమకు ఇవ్వాలని తమ సత్తా ఏంటో చాటుతామని పేర్కొంటున్నారు.

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

సిరికొండ శ్రీనివాస్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు

కులగణన సర్వేకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. సర్వేలో పాల్గొనని బీసీ కులస్తులు తప్పనిసరిగా సర్వేలో పాల్గొనాలి. బీసీ కులస్తుల సత్తా ఏంటో చాటాలి.బీసీ కుల గణనపై ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చట్టపరమైన అవరోధాలు తలెత్తకుండా చూడాలి. పార్లమెంట్‌కు నివేదించే బీసీ కులగణన జనాభా లెక్కలు శాస్త్రీయబద్ధంగా, న్యాయబద్ధంగా శాసన ప్రక్రియ ద్వారా పకడ్బందీగా నిర్వహించాలి.తమిళనాడు తరహాలోనే వ్యవహరించి రిజర్వేషన్లకు కావాల్సిన అన్ని ప్రక్రియ లను సంపూర్ణంగా అమలు చేసే దిశగా వెళ్లాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై పెద్దఎత్తున ఉద్యమిస్తాం.

పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించ కూడదు
- పరీక్షల్లో జిల్లాలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



మార్చిలో జరుగు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహి ంచాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశము నందు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో కలిసి జిల్లాలోని హై స్కూల్ హెడ్ మాస్టర్లు, మండల విద్యాధికారులు, చీఫ్ సూపరింటెండెంట్స్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ రాబోవు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో నిర్వహించుటకు అధికారులు అందరూ సన్నద్ధంగా ఉండాలని, ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పకడ్బందీగా నిర్వహించుటకు కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని, అందుకుగాను పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీరు, వెంటిలేషన్, లైటింగ్, బల్లలు ఉండే విధంగా చూసుకోవాలని. విద్యార్థులు కింద కూర్చోబెట్టి పరీక్షలు రాయించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి శీనయ్య, హై స్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండ్స్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలను కాపాడాలి

నవతెలంగాణ-మునగాల

శ్రీరాంసాగర్ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసి ఎండుతున్న వరి పంటలను కాపాడాలని బీఆర్ఎస్ నాయకులు ,మునగాల గ్రామ శా ఖ అధ్యక్షులు వుడుం కృష్ణ అన్నారు.శనివారం మండలంలోని వెం కట్రాంపురం.నేలమర్రిలో ఎండి పోయిన వరి పంటలను పరిశీలించారు. మునగాల, పెన్‌పహాడ్, చివ్వెంల, మోతే మండలాలలో వరిపంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోపోవడం విడ్డూరంగా వుందన్నారు. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి పొలాలు పొట్టదశలో నిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి సాగునీరందించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో వేలాది ఎకరాల్లో ఎండిన పంటలను పశువులు, మేకలను మేపుతున్నారని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తక్షణమే శ్రీరాంసాగర్ ద్వారా నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

- స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్రాజ్ యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 27వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్రాజ్ యాదవ్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ శనివారం సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలను తీర్చే బాధ్యత తనదేనని పేర్కొన్నారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని వారికి నెల నెల జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, వారికి నెల నెలా జీతాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీ సంఘాలు బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్రాజ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. భవిష్యత్‌లో బీసీలకు రాజ్యాధికారం రావాలన్నా బీసీలు చైతన్యమై ఏకమవ్వాలన్నారు. శాసన మండలిలో బీసీ గొంతు వినపడాలంటే బీసీలకు ఓటు వేసి చట్టసభలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము వెంకన్న, బయ్య మల్లికార్జున్, మన్నెం యాదగిరి, మాచనపల్లి లింగయ్య. వజ్జె వీరయ్య యాదవ్, బడుగుల శ్రీనివాసయాదవ్. మన్నెం మురళి, లింగస్వామి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులనున గెలిపించాలి

- ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక గాంధీ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ అగ్రకులాలే ఆధిపత్యం చెలాయిస్తూ ఎన్నికల్లో బీసీలను ఓట్లు వేసే యంత్ర పరికరాలుగా వాడుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను చేపడతామని ఇచ్చిన హామీ మేరకు తూతూ మంత్రంగా చేపట్టి బీసీలను 42 శాతం చూపించిందని తెలిపారు. కాగా బీసీ జెఏసి, బీసీ సంఘాల, పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం తిరిగి మరోసారి కులగణన చేయించడం ఎంబీసీ, బీసీ సంఘాల విజయమేనని అన్నారు. ఈ సమావేశంలో చాంద్ పాషా, కుంభం నాగరాజు, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కుంభ వెంకన్న, వట్యాల శేఖర్, బడుగుల నాగార్జున, జానకి రాములు, సుమన్, పంతులు, గుంటూరు విజయ్, పెద్దబోయిన లింగయ్య, రాగం లింగయ్య, బోడపట్ల మధు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-మద్దిరాల

రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ అమీన్‌సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అన్ని వసతులు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు.శనివారం పట్టణకేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్‌గా టి.నందు, డీఈఓగా భరత్, ఎంఈఓగా ఆయుష, ఎంఎస్‌ఓగా సరయు, ప్రధానోపాధ్యాయులుగా సహస్ర, ఛైర్మన్‌గా శ్రద్ధ, డిప్యూటీ డీఈఓగా విఘ్నేశ్, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా చరణ్, ఎంపీడీఓగా తేజశ్రీ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హర్షవర్ధన్‌రెడ్డి బహు మతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్‌పర్సన్ ఎం.అరుణ, ఉపాధ్యా యులు ప్రభావతి, అన్నపూర్ణ, దుర్గాబాయి, సవిత పాల్గొన్నారు.



మంకీగన్‌కు భలే గిరాకి

ఎగబడికొంటున్న రైతులు, ప్రజలు

నవతెలంగాణ-రాజపేట

కోతుల బెడత తీవ్రంగా ఉండడంతో ప్రజలు, రైతులు నివారణ కోసం రాజపేట మండలంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది.ఈ క్రమంలో శనివారం మండలంలో ఓ వ్యక్తి మంకీగన్‌లను ఒక్కో దాన్ని రూ.200 విక్రయి ంచాడు. దీంతో రైతులు,ప్రజలు తమ పంట లను కాపాడుకునేందుకు మంకీగన్‌లను కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు.పనిచేసే విధానాన్ని పరిశీలించి కొనుగోలు చేశారు.

నేటిచిత్రం



భూమికోసం, భుక్తికోసం పోరాడిన కందాల రంగారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల హక్కుల కోసం,ఈ ప్రాంతంలో భూపోరాటాలు నడిపిన వ్యక్తి కందాల రంగారెడ్డి అని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎండి.జహంగీర్, రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు.శనివారం పంతంగి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో కందాల రంగారెడ్డి 40వ వర్థంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ప్రజా ఉద్యమంలో ముందుండి వందల ఎకరాల భూమిని పేదలకు పంచినా నాయకుడన్నారు. గీసే వాడికే చెట్టు ఇవ్వాలని అనేక గీత కార్మిక సంఘలు పెట్టి గీత కార్మికులకు కోసం పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకులన్నారు. కందాల రంగన్న ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్తా నడుం బిగించాలని తెలిపారు. చౌటుప్పల్ మండలంలో ప్రజాసమస్యలపై తమ పార్టీ ముందుండి పోరాటాలు సాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పార్టీ మండల నాయకులు చీర్క సంజీవరెడ్డి,బోయ యదయ్య గీత కార్మిక సంగం మండల నాయకులు రాగిరి కిష్టయ్య,అంతటి అశోక్, పార్టీ రైతు సంఘం రాష్ట్ర నాయకురాలు చీర్క అలివేలు మండల కమిటీ సభ్యులు రొడ్డసోని, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ కార్యదర్శి నేరడి మహేష్, పార్టీ గ్రామశాఖ నాయకులు కడగంచి రాజు, నందగిరి వెంకటేష్,చింతకింది మారయ్య, మదార్, కడగంచి రాములు,చిట్యాల బుచ్చిరెడ్డి,రొడ్డ యాదయ్యా,అనగంటి బొందయ్య,నక్కలింగస్వామి, మీసాల లింగయ్య,రొడ్డ భగత్,డీవైఎఫ్ఐ ండల కార్యదర్శి గుడ్డేటి సుర్జిత్, ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి బర్రె రాజు,నాయకులు,బోయ సాయికిరణ్,బర్రె రవితేజ తదితరులు పాల్గొన్నారు.



మోడీ కాలంలో కార్పొరేట్ సంస్థలకు రాయితీలు పెరిగాయి

నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు రాయితీలు పెరిగాయని సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు.అమరజీవి కందాల రంగారెడ్డి 40వ వర్థంతి సందర్భంగా రెడ్డిబావి గ్రామంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్థంతి సభలో ఆయన మాట్లాడారు. దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి రైతాంగ సంక్షేమాన్ని నిరాకరిస్తుందన్నారు.బడ్జెట్‌లో 16 కోట్ల మంది రైతాంగానికి రూ.14 కోట్ల బ్యాంక్ బాకీలు ఉంటే ఇప్పటివరకు మాఫీ చేయని మోడీ ప్రభుత్వం 43 పెద్ద కార్పోరేట్ సంస్థల యొక్క బ్రాంచీల అప్పులు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిందని విమర్శించారు. ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గించారని, వ్యవసాయ ఉపకరణాల రేట్లు పెంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీ చట్టాన్ని చట్టబద్ధం చేస్తానని రాతపూర్వక హామీ ఇచ్చి నమ్మకద్రోహం చేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్రమోడీ అని విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే విధానాన్ని బలపరిచే బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో పోటీ చేయడానికి అర్హత లేదని చట్టాన్ని ఎందుకు తీసుకురారని ప్రశ్నించారు. కృష్ణా జలాలు తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నీటిని రాకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏకపక్షంగా వ్యవహరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల హక్కులను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడం కోసం బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు.కృష్ణా గోదావరి బేసిన్‌లో లభ్యమయ్యే గ్యాస్‌ను న్యాయంగా ఉమ్మడి రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వకుండా వారికి అనుకూలమైన రాష్ట్రాలకు మళ్ళించడం దారుణమన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నెలకొన్న అనేక స్థానిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం భవిష్యత్తులోతమ పార్టీ తీసుకోబోయే ప్రజా పోరాటాలను నిర్మిస్తూ ఈనెల 25వ తేదీన వలిగొండ మండలంలో సాయిగణేష్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, రాగిరి కిష్టయ్య, గోశిక కరుణాకర్, పీఎస్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చీరిక అలివేలు, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, చెరుకు లక్ష్మమ్మ, నందగిరి వసంత, రొడ్డసోని, కొంతం సుశీల,జక్కిడి రాంరెడ్డి, బోదాసు వెంకటేష్, శాఖ కార్యదర్శి జంగయ్య, మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్‌రెడ్డి, రత్నం శ్రీకాంత్, గుండ్ల మహేష్, కొంతం శ్రీనివాసరెడ్డి, జక్కిడి రమణారెడ్డి భీమగోని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు సిద్ధమైన రాచకొండ

- 24 నుంచి 27 వరకు ఉర్సు ఉత్సవాలు
- 25 నుంచి 28 వరకు పర్యాటక ఉత్సవాలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి-మహబూబ్ నగర్ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రాచకొండ గుట్టలు మహాశివరాత్రిని పురస్కరించుకొని వారంరోజుల పాటు ఉత్సవాలపేరిట జనంతో కళకళలాడనున్నాయి.ఉర్సు ఉత్సవాలు: ఈనెల 24 నుంచి 27 వరకు రాచకొండ గుట్టలోని హజరత్‌గాలి షాహిద్ దర్గా వద్ద మతసామ రస్యానికి ప్రత్యేకగా ఉర్సు ఉత్సవాలు నిర్వహిం చనున్నారు.నెల 24న మండల కేంద్రంలోని చిన్నమసీదు నుంచి డప్పు వాయిద్యాలతో గంధం





ఊరేగింపుగా వచ్చి ఉర్సు ప్రారంభిస్తారు.ఉర్సులో తిను బండారాలు,అలంకారాలు,పిల్లల ఆటలకు సంబంధించిన షాపులు వెలుస్తాయి. నాలుగురోజులుగా జరిగే ఈ ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి,మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాల నుంచి హిందూ,ముస్లిం భక్తులు వేలాదిగా తరలి వస్తారు.హజరత్ గాలి షాహిద్ దర్గా వద్ద దట్టీలు చెల్లించి మొక్కలు తీసుకుంటారు.ఉర్సు ప్రాంగణంలో ముస్లిం కళాకారులు నిర్వహించేకావాలిప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.భక్తుల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వారు ప్రత్యేకబస్సుల ఏర్పాటు చేస్తారు.స్థానిక ప్రభుత్వాధికారులు తాగునీరు,విద్యుత్తు వంటి సౌకర్యాలు కల్పిస్తారు. పర్యాటక ఉత్సవాలు:ప్రభుత్వ పర్యాటక శాఖ,రాచకొండ పర్యావరణ పరిరక్షణ(రాచప్ప) సమితి ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి 28 వరకు రాచకొండ పర్యాటకఉత్సవాలను నిర్వహిస్తారు.ఈ ఉత్సవాల సందర్భంగా రాచకొండ గుట్టలోని శిథిలమైపోయిన పురాతన దేవాలయాలకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తారు.రాచకొండ చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లను ప్రదర్శిస్తారు.గుప్తనిధుల తవ్వకాల్లో బయటపడిన స్వయంభు శంభు లింగేశ్వర పేరుగల లింగాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు,ఉర్సు ఉత్సవాలకు వచ్చిన భక్తులకు కనువిందు చేసే విధంగా ఫొటో ప్రదర్శనతో పాటు కళాకారుల ఆటపాటలు,కూచిపూడి వంటి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. అన్న ప్రసాదాలు ఏర్పాటు చేస్తారు. చరిత్ర:రాచకొండ ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా వెలుగొందింది.రేచర్ల పద్మనాయక వంశీయులు రాచకొండను రాజధానిగా చేసుకుని సుమారు 152 ఏండ్ల పాటు పాలించారు.రాచకొండ లోని సంకెళ్ల కొండ,గుర్రాల గుట్ట నుంచి పాలన చేసినట్లు తెలుస్తుంది.సింగభూపాలుని పాలనలో శత్రు దుర్భేద్యంగా తీర్చిదిద్దబడిన కట్టడాలు రాచకొండలో నేటికీ దర్శనమిస్తాయి.రాచకొండ పట్టణం చుట్టూ పెద్ద పెద్ద బండరాలతో నిర్మించిన ప్రహరీలు నేటికీ కనిపిస్తాయి.సంకెళ్ల కొండపై రాజనివాసం ఉండేది.గుట్టపై ఎక్కేందుకు రాతి మెట్లు ఏర్పాటు చేశారు. ఈ గుట్టపై ఎక్కాలు అంటే ఏడు దర్వాజాలను దాటి వెళ్లాలి.ఆయా దర్వాజాల వద్ద సైనికుల పహారా ఉండేది.శత్రువులు ఎవరు రాకుండా ఉండేందుకు సైనికులు కావలా ఉండేవారు. అపూర్వమైన కళా నైపుణ్యంతో నిర్మించిన దేవాలయాలు,గుళ్ళు,గోపురాలు కొన్ని శిథిలం కాగా మరికొన్ని ఆనవాళ్లుగా దర్శనమిస్తాయి.అప్పట్లోనే రాజులు తాగు, సాగునీటిపై,ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది.రాచకొండలో నిర్మించిన వందలాది గొలుసుకట్టు చెరువు కుంటలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. పెద్దపెద్ద రాచకాలవలు తటాకాలు నిర్మించినట్లు శిలాశాసనాల ద్వారా తెలుస్తుంది.ఆనపోత సముద్రం, రాయసముద్రం, దేవలమ్మ నాగారం, నాగంబిక చెరువుల నిర్మాణం ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి.

ఘనంగా చింతల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

పట్టణ కేంద్రంలోని రాయగిరిఎక్స్ రోడ్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు చింతల యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హాజరైన చింతల, చింతల యువసేన ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దర్శనం కోసం రావడం జరుగుతుందన్నారు.తన



భువనగిరిలో..

అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు ఘనంగా ప్రతి సంవత్సరం నా యొక్క జన్మదిన జరుపుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 20 ఏండ్ల నుండి ప్రజాజీవితంలో కొనసాగుతున్న పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో కొనసాగుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాంపాండు, ఓం ప్రకాష్,మాజీ జెడ్పీటీసీ సందేల సుధాకర్, ఎంపీపీ కేశవపట్నం రమేష్, డాక్టర్ ర్యాల శ్రీనివాస్, చెన్న మహేష్,గడే శ్రీనివాస్,అంకర్ల మురళీ,చిందం మల్లికార్జున్, బొమ్మారపు సురేష్, మాజీ ఎంపీటీసీ సమల్ వెంకటేశ్,జడల యశీల్ గౌడ్,కస్తూరి పాండు,బోయిని పాండు, బతక అశోక్, ఎడ్ల భారత్ రెడ్డి,పాలెపటి కొండల్,కంకణాలు మహేష్,మల్లెల నాగేందర్‌బాబు,పోల ప్రవీణ్, ఆర్వీంద్, సుర్విసంపత్‌గౌడ్, చింతల యువసేన నాయకులు,సామ రాజేందర్ రెడ్డి,కుతాడి సురేష్, వాళ్ళాపు విజయ్, దండబోయియన్ బాలరాజు,



భువనగిరిలో..

గాజుల నవీన్, పల్లపురాజు, దోసపటి హరీష్,వరస మదు, కవాడి నవీన్, అబ్దుల్ ఇర్ఫాన్, మోతే మనోహర్, నాగారం నరేష్,దాసరి పాండు,సుధగని రాజు,పాల్గొన్నారు.

ఏరియా హాస్పిటల్‌లో పండ్లు బ్రెడ్లు పంపిణీ



భువనగిరిలో..

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా చింతల యువసేన ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామ రాజేందర్‌రెడ్డి, కుతాడి సురేష్, వాళ్లపూ విజయ్,డాండబోయిన బాలరాజు, దోసపటి హరీష్, పల్లేపటీ కొండల్,నాగారం నరేష్,ఇర్ఫాన్,మోతే మనోహర్‌లు పాల్గొన్నారు.అదేవిధంగా భువనగిరి పట్టణంలోని రాయగిరిలో సహోదయ అనాధాశ్రమంలో అన్నదానకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోతేమనోహర్,తుమలవినోద్,నాగారం నరేష్ పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : మండలంలోని టేకులసోమారం లోగల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలోచింతల యువసేన ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వికలాంగులకు పండ్ల పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నరసింహారెడ్డి, రేపాక నరసింహ, వనగంటి వెంకటేష్ యాదవ్, బొడ్డు పల్లి పురుషోత్తం , వట్టిపెల్లి కృష్ణ కాంత్, బంధారపు రాకేష్ , శ్యామల సాయి, చేగురి నవీన్, కిషోర్, అజయ్, సందీప్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిమర్రి బిడ్జిని త్వరగా నిర్మించాలి

నవతెలంగాణ-రాజాపేట

యాదగిరిగుట్ట నుంచి రాజపేటకు వచ్చే ప్రజలు, ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, పొట్టిమర్రిబిడ్జిని తొందరగా పూర్తి చేయాలని వీహెచ్‌పీ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్‌కుమార్ తెలిపారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాత్రి సమయంలో వాగుని చూసి, గుంతలు తేలిన ఇనుప చువ్వల పరిస్థితితో స్థానికులు భయాందోళనకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రాజపేటకు వెళ్లే ప్రజలు వాగును చూసి బయపడుతూ ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందన్నారు.ఈ విషయంపై స్పందించి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పొట్టిమర్రి-రాజపేటకు వెళ్లే బిడ్జిని పూర్తి చేయాలని కోరారు.

ఘనంగా ఎన్‌పీఆర్డీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఎన్‌పీఆర్డీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలుకక్కిరేణి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు వేముల సైదులు, చిరుమర్తి ఉదయ్, వికలాంగుల సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కన్నెబోయిన మంగమ్మ, చిల్ల రమాదేవి, భాష బోయిన పద్మ, భాషాని సత్తయ్య, యశోద, గంగాధర్ రాములమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-బీబీనగర్




మండలంలోని పడమటి సోమారం గ్రామంలో శ్రీ లింగ బసవేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను శనివారం కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఎ.ఈ బ్రహ్మోత్సవాలు శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజులు నిర్వహించబడునని ఆలయ ఉత్సవ కమిటీ తెలిపారు, శనివారం రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, ఆదివారం రాత్రి 11 గంటలకు అగ్నిగుండాలు,సోమవారం తెల్లవారుజామున ఉదయం 3 గంటలకు స్వామివారి రథోత్సవం అలాగే చక్రవర్తి తదుపరి స్వామి వారి ఆలయ ప్రవేశంనిర్వహించబడునని బ్రహ్మోత్సవాల కమిటీ, ఆలయ అర్చకులు తెలిపారు.భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేశామని ఆలయ కార్య నిర్వహణ అధికారి నరేందర్‌రెడ్డి తెలిపారు.

కొల్లూరు సబ్ స్టేషన్ కేవీ 33/11 వద్ద మంటలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలం కొల్లూరు గ్రామంలో సబ్‌స్టేషన్ కెవి 33/11 వద్ద మంటలు శనివారం అంటు కున్నాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన వారు సబ్‌స్టేషన్ దగ్గరికి వచ్చేసరికి మంటలను అర్పారు. ఎలాంటి నష్టం వాటిల్ల లేదని, బీడీ, సిగరేట్ కాల్చినవారు కానీ, ఇతర ఆకతాయిలు కానీ, పారేసిన సిగరెట్ల ద్వారా గాని ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశం ఉందని ఆలేరు విద్యుత్ ఏఈ మిట్ట వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. స్థానిక ఎస్సై రజినీకర్‌కు సమాచారం అందడంతో పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫైరింజన్ సిబ్బంది డాక్టర్ బాబు,ఎం నరేష్,సైదేశ్వర్, నకిరేకంటి కరుణాకర్, పోలీస్ సిబ్బంది ఎండి.యాకూబ్‌పాషా, నవీన్, నరేష్, లైన్‌మెన్ గూడ తానేష్, జే.ఎల్.ఎం శ్రీకాంత్, కొల్లూరు సబ్‌స్టేషన్ ఆపరేటర్ ఖాశీం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర బడ్జెట్‌లో రజకులకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-రామన్నపేట

రజక వృత్తిదారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి, రజకుల సంక్షేమానికి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పొన్న ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో శనివారం ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారులు సిరిసినగండ్ల నర్సింహ, దావునూరి పిచ్చయ్య, గంప పద్మ, సిరిసనగండ్ల నర్సమ్మ, దామెర వంశీ, బాసవాడ ఎలందర్, పొన్న అండాలు, పొన్న సాయమ్మ గంప వెంకటమ్మ పాల్గొన్నారు.





శ్రీ వెంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు

నవతెలంగాణ-భువనగిరి

స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలలో మూడవ రోజైన శనివారం భీమవరం గోవింద పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు విచ్చేసి స్వామివారిని దర్శించి తమ దివ్య మంగళశాసనాలను అనుగ్రహించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సింహాచలం శ్రీ వరాహనరసింహస్వామి వారి పట్టువస్త్రాలను శేషమాల చందనాన్ని సమర్పించారు.పై కార్యక్రమాలలో స్వర్ణగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులు పాల్గొన్నారు.

మల్లన్నగుట్ట బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఎంపీకి ఆహ్వాన పత్రిక

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నిదాన్‌పల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై ఈనెల 26 నుండి మార్చి ఒకటి వరకు నిర్వహించే శ్రీ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డిని ఆహ్వానిస్తూ గ్రామ మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులోని ఎంపీ నివాసగృహంలో కలుసుకొని ఆహ్వానపత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో గుత్తా శ్రీనివాస్‌రెడ్డి, కట్టగురి ప్రసాద్, వెంకటేష్, పబ్బతి చింటూగౌడ్, కడారి రాజశేఖర్, బొడ్డుపల్లి మహేష్, పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల కేంద్రంలో ఇటీవల మరణించిన వడకాల రాంరెడ్డి తల్లి రాములమ్మ, బండ కొమురయ్య తల్లి బండ నర్సమ్మ, బాలెంల నర్సింహా తల్లి సాలమ్మ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ శనివారం సందర్శించారు.మృతుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బాలెంల నరేందర్ తల్లి సుగుణమ్మకు ఇటీవల జరిగిన సర్జరీ గురించి తెలుసుకుని రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కోటమర్తి గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు గుర్తై చనిపోయిన ఇరుగు దుర్గయ్య కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాములఅయోధ్య, మండల ప్రధానకార్యదర్శి చెవుగోని సత్యంగౌడ్, మాజీ డైరెక్టర్ పూలపెల్లి జనార్దన్‌రెడ్డి, అరవింద్, బాబుమహాజన్. పరమేష్,నరేష్,మందుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి విమర్శించారు.శనివారం మండలకేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన హామీ అమలు కాలేదు అన్నారు.రైతులు, వ్యవసాయ కూలీల కోసం మా పరిపాలన కొనసాగుతుందని చెప్పి బడ్జెట్లో సరైన నిధులు కేటాయించకుండా పెట్టుబడుదారులకు లాభం చేకూర్చే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు.వామపక్షాల కృషి వల్ల తెచ్చిన ఉపాధి నీరుగారిచ్చే విధంగా వివరిస్తున్నారు.బుధవారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించే ఆ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ, పిట్ట రాములు, జిల్లా కమిటీ మల్లేపల్లి లలిత,ఐతరాజు గాలయ్య, జనీగల నరసింహ,చిలువేరు గాలయ్య, బొడ్డుపల్లి లాలయ్య,బొంగు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

వరిపంటలో కాండం తొలుచు పురుగునియంత్రణ పై అవగాహన



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణ శివారులోని బొమ్మాయిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాల విద్యార్థులు శివాని,శ్రీలత,శిరీష,అంజలి,సుజాత,శ్రావణి, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త అనిల్ కుమార్ కలిసి శనివారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టెమ్ బోరర్ నియంత్రణపై అధ్యయనం చేశారు.ఈ పర్యటనలో రైతులకు స్టెమ్‌బోరర్ కలిగించే నష్టాలు, నియంత్రణ విధానాల గురించి శాస్త్రీయంగా వివరించారు. బోమ్మయిపల్లిలోని ఓ పంటపొలాన్ని సందర్శించిన విద్యార్థులు, అక్కడ కృషి చేస్తున్న రైతులతో మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. స్టెమ్ బోరర్ నివారణ కోసం పంట చక్రం, జీవ నియంత్రణ, సహజ శత్రువుల వినియోగం, బ్లూ, యెల్లో స్టిక్కీ ట్రాప్‌ల వాడకం గురించి వివరించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూరైతులు ఎప్పటికప్పుడు పొలాలను పరిశీలించి స్టెమ్‌బోరర్ సంకేతాలను గమనిస్తే, ప్రారంభ దశలోనే నివారణ చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సేంద్రీయ , సమగ్ర కీటక నియంత్రణ పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. రైతులు ఈ పర్యటనతో ఎంతో మేలు పొందారని, సాధ్యమైనన్ని ప్రకృతి అనుకూల పద్ధతులను పాటించాలని, రసాయనాల వాడకాన్ని తగ్గించాలని తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఈనెల 25న వలిగొండ పట్టణ కేంద్రంలోని నిర్వహించనున్న జిల్లాస్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీమండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం కోరారు.శనివారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా,మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందిస్తానన్నారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బొమ్మలరామారం అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు నిర్విరామంగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ప్యారారం వెంకటేష్, గ్రామ కార్యదర్శి ముద్దమసుదన్‌రెడ్డి ,పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎస్‌పీఆర్ పాఠశాలలో స్వపరిపాలన

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని ఎస్పిఆర్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు అధికారులుగా, అనధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలను ధరించారు. అనంతరం ముగింపు సమావేశంలో వివిధ పాత్రలను పోషించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కన్నయ్య గౌడ్, డైరెక్టర్లు సుందరి శివరామకృష్ణ, శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి మహాక్షేత్రంలో శ్రీ స్వామి వారి నిత్యకల్యాణం శనివారం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణా చార్యులు, ఫణిభూషణ మంగా చార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహమూర్తి వార్లచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేముల వీరాంజనేయులు,నాగమణి,మద్దెల భిక్షమయ్య, అచ్చమ్మ, పాల్వాయిరాములు, పద్మావతి, శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో ..

అధికారులపై పెరిగిన ఒత్తిడే కారణమా!



నవతెలంగాణ-నాగార్జునసాగర్

శనివారం ఉదయం శ్రీశైలం ఎడమ సొరంగంలో జరిగిన ప్రమాదానికి సంబంధిత అధికారులపై పెరిగిన ఒత్తిడే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అధికారులకు టార్గెట్ ఇవ్వడంతో ఈ సొరంగ పనులపై సంబంధిత అధికారులపై ఒత్తిడి పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించాలని ఉద్దేశంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు సంబంధించి ఇప్పటికే 70శాతం మేరకు పూర్తయింది. ఈనెల 18వ తేదీన ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు పున: ప్రారంభమయ్యాయి. సమయం తక్కువగా ఉండటంతో అధికారులు ఈ పనులను పూర్తిచేయడంలో వేగం పెంచారు. ఈ ప్రక్రియలోనే నాగర్ కర్నూల్ జిల్లా అమరాబాదు మండలం దోమలపెంట సమీపంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సొరంగం వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో సుమారు 50 మంది పైగా ఈ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ప్రమాదం జరిగినప్పుడు కొందరు ప్రమాదం తప్పించుకొని బయటపడగా ముగ్గురికి గాయాలు కావడంతో వెంటనే వారిని హైదరాబాద్ కు తరలించారు. కొంతమంది స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు పనిలో నిమగ్నమైన వారిలో ఏడుగురు ఆచూకీ లేకుండా పోయింది. పనులు పున: ప్రారంభించి ఐదు రోజులే అవుతుండడం అంతలోనే ప్రమాదం జరగడం పలు అనుమానాలకు దారితీస్తుంది. జరుగుతున్న పనులపై అధికారులపై ఎంత ఒత్తిడి ఉందో అర్థమవుతుంది. సంబంధింత ఇంజనీర్లపై ఒత్తిడి పెరిగిన కారణంగానే పనుల నాణ్యత విషయంలో అనుమానాలకు అవకాశం ఏర్పడుతుంది. ఈ పనులు జరుగుతున్న సమయంలో ఇంజనీర్లు, కార్మికులు భద్రతాపరమైన ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించలేదని తెలుస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రులు, ఉన్నత శాఖ అధికారులు ఉన్నపలంగా అక్కడికి చేరుకొని అక్కడి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ఆచూకీ లేకుండా పోయిన కార్మికులను, ఇంజనీర్లను బయటకు తీయడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారు. ప్రమాదం జరిగి లోపల చిక్కుకుపోయిన కార్మికులలో పంజాబ్‌కు చెందిన గురు బీత్ సింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనోజ్, శ్రీనివాసులు, జార్ఖండ్‌కు చెందిన సందీప్, సంతోష్, జట్కా ఇరాన్‌లు ఉన్నట్లుగా తెలుస్తుంది. ఎంతో ప్రణాళిక బద్ధంగా నిర్వహించాల్సిన సొరంగం అంతర్భాగంలో నిర్వహించే పనులలో నాణ్యత పరమైన భద్రత ప్రమాణాలు తీసుకొని నిర్వహించాల్సిన పనులలో ప్రభుత్వము, ఉన్నత స్థాయి అధికారుల నుండి సంబంధిత ఇంజనీర్లకు ఒత్తిడి పెరగడంతోనే ఇటువంటి ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతుందని ఇంజనీరింగ్ నిపుణులు తెలుపుతున్నారు.

ఎస్సెల్బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- గల్లంతైన ఎనిమిది మంది కార్మికులను కాపాడాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఎస్ ఎల్ బి సి దోమల పెంట టన్నెల్ దగ్గర జరుగుతున్న పనులలో ఈరోజు పనిచేస్తుండగా పైకప్పు కూలి ప్రమాదం సంభవించడం విచారకరమని ఎనిమిది మంది గల్లంతైనట్టుగా ప్రకటనలు వస్తున్నాయని తక్షణమే ఆర్మీ ని దించి వీరి ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఐదు సంవత్సరాల కింద కురిసిన భారీ వర్షాలకు సొరంగం దగ్గర పనులు పూర్తిగా బంద్ అయి నాయని మిషిన్లు కూడా నీటిలో మునిగి పోయాయని అది తెలిసిన గాని రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా తిరిగి పనులను ప్రారం భించడం జరిగిందని ముందు జాగ్రత్తలు పాటించకుండా ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించకుండా పనులు చేపట్టడం వల్లే ఈరోజు ఈ ప్రమాదాన్ని కారణమైందని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి గుత్తేదారుగా ఉన్న జయప్రకాష్ నారాయణ కంపెనీ బాధ్యత వహించాలని ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వ్యవహ రించకుండా పూర్తిస్థాయి విచారణ చేయకుండా వదిలేస్తున్నారని దీనివల్ల ప్రమాదాలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పుడు టన్నుల దగ్గర జరిగిన ప్రమాదంలో పూర్తిస్థాయిలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేయాలని ఎందుకు బాధ్యులైన జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ పై చర్యలు చేపట్టాలని అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారి పైన కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

2025-26 విద్యా సంవత్సరానికి 5,6,7,8,9 తరగతుల ప్రవేశానికి ఈనెల 23 న (ఆదివారం) తెలంగాణ సాంఘిక సంక్షేమ (బాలురు) గురుకుల పాఠశాల నకిరేకల్, చెర్వుగట్టులోని పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి. బాలాజీ శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. 437 మంది విద్యార్థులను పరీక్షాకేంద్రానికి కేటాయించినట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు.గంట ముందుగా విద్యార్థులనుపరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. హాల్‌టికెట్,బాల్ పాయింట్పెన్ను, పరీక్ష ప్యాడ్, తప్పని సరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. ఓ.ఎం. ఆర్పద్ధతిలో ప్రవేశ పరీక్ష ఉంటుం దన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, విద్యార్థులు పరీక్ష రాసేందుకు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పార్థివదేహానికి నివాళి, ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మండలంలోని మాసాయిపేట శుక్రవారం కాశీంపాషా అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థివదేహానికి మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నరసింహారావు నివాళులర్పించి వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారు తమ సొంతనిధులతో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వంటేరు ఇంద్రసేనారెడ్డి, సోప్పరి మధు, ఇమామ్ పాషా, సాగర్ల కనకయ్య, పల్లెపాటి సురేష్ పాల్గొన్నారు.

జీ-20 సదస్సుకు ఎంపికైన గణేష్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ విద్యార్థి గణేష్ పూర్వం నుండి పర్యావరణంపై మక్కువతో ఎన్ఎస్ఎస్ ఇతర సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న రీత్యా, ఫిబ్రవరి 21 న హైదరాబాదులో జరిగిన జి -20 సదస్సు వాలంటీర్ల ఎంపికల్లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించనున్నాడు. పర్యావరణ పరిరక్షణ పై వారు ఇచ్చే ప్రాజెక్టును అధ్యయనం చేసి ఢిల్లీ వేదికగా సమర్పించనున్నారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పాల్ కె అరుణప్రియ, తెలుగు అధ్యాపకులు డా సత్య నారాయణ, డా ఆనంద్, అనిత కుమారి గణేష్‌ను అభినందించారు.

ముగ్గురు దొంగలు అరెస్టు

నవతెలంగాణ-కోదాడటౌన్



రైతు సొమ్మును దొంగలించిన ముగ్గురు నిందితులను పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.కోదాడ రూరల్ సీఐ రజితరెడ్డి శనివారం పట్టణంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఈనెల 18న అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన రైతు కొండ బాలపుల్లయ్య ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వెళ్లి తాను అమ్మిన వరి ధాన్యం సంబంధించి డబ్బులను తీసుకొని తన ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామశివారులో వద్దకు వచ్చేసరికి తన వెనకనే ఒక స్కూటీపై ముగ్గురు వ్యక్తులు వచ్చి పుల్లయ్యను కొట్టి కింద పడేసి అతని వద్ద ఉన్న డబ్బులను లాక్కొని పరారయ్యారు.ఈ విషయమై రైతు పుల్లయ్య ఫిర్యాదు మేరకు అనంతగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేయా ల్సిందిగా సంబంధిత ఎస్సై నవీన్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేయడంతో ఎస్సై తన సిబ్బంది వీరబాబు ఏడు కొండలు, నరసిం హులు తో కలిసి చాకచక్యంగా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఉపతల అశోక్‌కుమార్,షేక్ నవాబ్, షరీఫ్ దేవల్లారాజా ముగ్గురు నిందితులను సీసీ ఫుటేజీ ఆధారంగా పట్టుకొని వారి వద్ద నుండి నగదు రూ.1.70 లక్షలు, ద్విచక్ర వాహనం రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులలో మొదటి వ్యక్తి ఒక గంజాయి, మూడు దొంగతనాలు, రెండు హత్యా ప్రయత్నం నేరాలు, రెండవ నిందితునిపై గంజాయి, దొంగతనం కేసు, మూడవ నిందితునిపై సైతం ఒక కేసు నమోదైందన్నారు.ఈ కేసు పరిశోధనలో చురుకుగా వ్యవహరించిన అధికారులకు ఉన్నతాధికారులు అభినందనలు తెలియజేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: NALGONDA
O.S.No. 272 of 2021

Between:
Rottela Yadamma & another ..Plaintiffs
And
Auresh Biksham @ Bikshapathi & others ...Defendants

NOTICE

To
D-6 Thandu Ramesh S/o. T.Sailu Thiparthi Mandal, Nalgonda District
D-7 M.Saidamma D/o. T.Sailu Thiparthi Mandal, Nalgonda District

Take notice that the plaintiff has filed the above suit for Suit for specific performance and Perpetual Injunction. The Hon'ble Court was pleased to order notice against Defendant and the said suit is posted to 28-02-2025 for your appearance, hence you are hereby directed to be present on 28-02-2025 at 10.30 am. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THIS COURT //
J.SATYANARAYANA
Advocate

గౌరవ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్ట్, మిర్యాలగూడ నందు
O.S.NO. 44 OF 2024

మధ్యన:
కూరపాటి అమరలింగ ప్రసన్న వెంకట మంగరాజు తండ్రి లక్ష్మీ నరసింహ్మా రాజు, వయస్సు: 53 సంవత్సరములు, వృత్తి: వ్యాపారము, నివాసము: IRIS 501, ARK హైహామ్స్ రోడ్, బొల్లారం, ఆల్వాల్, హైదరాబాద్ సిటీ, తెలంగాణ. ...వాది

మరియు

1) కూరపాటి ఉమా శంకర్ రాజు తండ్రి లేట్ సింగరకొండ ప్రసన్న ఆంజనేయ రాజు, వయస్సు: 30 సంవత్సరములు, వృత్తి: విద్యార్థి, 2) కూరపాటి గౌరి శంకర్ సాయి రాజు తండ్రి లేట్ సింగరకొండ ప్రసన్న ఆంజనేయులు రాజు, వయస్సు: 27 సంవత్సరములు, వృత్తి: విద్యార్థి, ఇరువురి నివాసము: ఇంటి నెంబర్. 6-614, రాంనగర్, మిర్యాలగూడ పట్టణం & మండలం, నల్లగొండ జిల్లా మరియు ఇతరులు. ...ప్రతివాదులు

పై కేసు నందు మీరు ప్రతివాది నెం. 1, 2 అయి ఉన్నారు. మీపై వాది పై కోర్ట్ నందు దావా వేసి ఉన్నారు. ఇట్టి కేసులో ప్రతివాది నెం.1 మరియు 2 అయిన మీకు గౌరవ కోర్ట్ వారు ఎన్నిసార్లు సమన్లు పంపినను అట్టి సమన్లు తీసుకొనుటకు తిరస్కరించినందున, గౌరవ కోర్ట్ వారి ముందు హాజర అగుటకు ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాదులుగా ఉన్న మీకు తెలియజేయునది తేది: 12-03-2025 న వాయిదా కలదు.
ఇట్టి వాయిదా తేది 12-03-2025 న ఉదయం 10.30 గంటలకు గౌరవ కోర్ట్ వారి ముందు మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఇట్టి దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలుపుకోగలరు. లేని యెడల పై దావాలో మీ పరోక్ష మందు తీర్మానించబడునని మీకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

//కోర్ట్ వారి అనుమతితో//

ఇట్లు
గూడూర్ శ్రీనివాసరావు,
న్యాయవాది, మిర్యాలగూడ
సెల్: 99855 39001

స్థలం: మిర్యాలగూడ,
తేది: 21-02-2025

మహారాజశ్రీ ఒకటవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు సూర్యాపేట నందు
M. V. OP.No. 33 OF 2024

Between:
కొండ నాగయ్య ...పిటీషనరు

మరియు

గోగుల సతీష్ ... రెస్పాండెంట్

To
గోగుల సతీష్ తండ్రి వెంకన్న, వయస్సు : 30 సం. వృత్తి : డ్రైవర్, R/o. మహ్మదాపురం గ్రామం, పెన్‌పహాడ్ మండలం, సూర్యాపేట జిల్లా. (Owner cum Driver of I-20 Car beaning No. TS-29-4224)) పై పిటిషనర్ మీపై పిటిషన్ పైకోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినా తామీలు కావడం లేదు. కావునా ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తం. 06-03-2025న వాయిదా కలదు. ఆ రోజు ఉదయం 10.30 ని..లకు స్వయంగా గాని న్యాయవాది ద్వారా కానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
పత్తిపాక శ్రీనివాసరావు,
న్యాయవాది,సూర్యాపేట
సెల్: 9000120525

ఆ రోడ్లలో అన్ని మూలమలుపులే



- కనిపించని హెచ్చరికబోర్డులు
- రోడ్డు వెడల్పు ఏమోగానీ..మూలమలుపన్నా సరి చేయండి
- అధ్వానంగా మారిన అమ్మనబోలు, కక్కిరేణి రోడ్లు

ఇంటి నుండి మనిషి బయటికి వెళ్తే.. తిరిగి ఇంటికి క్షేమంగా వస్తాడన్న నమ్మకం లేని రోడ్లు అయి పోయాయి. ఏ ఊరికైనా రోడ్లే అందం... ఉపాధి మార్గం.రోడ్లను సకాలంలో వేయడంలో ప్రభుత్వ వైఫల్యం ఉంటే... వాటిని కాపాడుకోవడంలో ప్రజలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనడంలో సందేహం లేదు. రామన్నపేట మండలకేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ ప్రమాదకరమైన మూలమలుపులతో ఉన్నాయి. ఆ రోడ్లపై కొత్త వారు ప్రయాణిస్తే ప్రమాదం బారిన పడకుండా ఉండరని చెప్పొచ్చు.

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రం నుంచి లక్ష్మాపురం గ్రామం వరకు 19 మూలమలుపులు ఉండగా అందులో 11 మూలమలువులు అత్యంత



ప్రమాదకరమైనవి అని చెప్పవచ్చు. మండలకేంద్రం నుంచి కుంకుడుపాముల గ్రామం వరకు 26 మూలమలుపులు ఉండగా 12 మూలమలుపులు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. రామన్నపేట నుండి కక్కిరేణి గ్రామం వరకు 9 మూలమలుపులు ఉండగా నాలుగు మూలమలుపులు అత్యంత ప్రమాదకరమైనవిగా ఉన్నాయి. రామన్నపేట నుండి సర్నేని గూడెం వరకు 9 మూలమలుపులు ఉండగా నాలుగు అత్యంత ప్రమాదకరమైన మూలమలుకులు కనిపిస్తాయి. ఈ మూలమలుపులలో ఏదో ఒక మూలమలుపు వద్ద సగటున రెండు రోజులకొక చిన్నదో, పెద్దదో ప్రమాదం జరుగుతూనే ఉందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. దీనికి తోడు అమ్మనబోల్, కక్కిరేణి రోడ్లు గుంతల మయంగా మారి అద్వాన స్థితికి చేరాయి. ఈ రోడ్లలో వాహనదారుడు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఏ ఒక్క మూలమలుపు వద్ద ఒక్క హెచ్చరిక బోర్డు కూడా కనిపిస్తే అంత ఒట్టని చెప్పొచ్చు. జనంపల్లి, ఇస్కిళ్ల గ్రామాలలోని రోడ్డు చెరువు కట్ట పైనుండి ఉండడం వల్ల వాహన దారుడు ఏమాత్రం ఆదమరిచిన ప్రమాదం కొని తెచ్చుకున్నట్లు లేనని చెప్పక తప్పదు. రోడ్లు వెడల్పు అయ్యేనాడు అయే అప్పటివరకు ఆ శాఖ అధికారులు మూలమలుపులు సరిచేసి, గుంతలు పూడ్చి, హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలి
బత్తుల వెంకటేష్, లక్ష్మాపురం



రామన్నపేట నుండి మా లక్ష్మాపురం గ్రామం వరకు అనేక మూలమలుపులు ఉన్నాయి. అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. మా రోడ్డు నుండి ప్రసిద్ధిగాంచిన మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి శనివారం, ఆదివారం రోజులలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి అనేక మంది భక్తులు ప్రయాణం చేస్తూ ఉంటారు. మా నాన్నగారైన లక్ష్మాపురం మాజీ సర్పంచ్ ఈ మూలమలుపుల వద్దె ప్రమాదానికి గురయ్యారు. నిర్నెముల గ్రామం వద్ద రోడ్డు కుంట కట్టపై నుండి ఉండడం వల్ల ప్రయాణం భయం భయంగా ఉంది. వెంటనే రోడ్డుకి ఇరువైపులా రక్షణ గోడ నిర్మించాలి. అధికారులు మూలమలుపులను కొంతమేరకైనా సరిచేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించొచ్చు.

కక్కిరేణి గ్రామానికి నలుదిక్కుల ఉన్న రోడ్లు అస్తవ్యస్తం
వేముల సైదులు, సామాజిక కార్యకర్త, కక్కిరేణి



మా కక్కిరేణి గ్రామానికి నలుదిక్కులుగా ఉన్న రోడ్లు గుంతలమయంతో అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అక్కేనపల్లి, ఎన్నారం, మాండ్ర గ్రామాల నుండి రాకపోకలకు రోడ్లు గుంతలమయంతో అనేక ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్లను బాగు చేయాలని అనేకమార్లు విజ్ఞప్తి చేశాం. అధికారులు ఈ మధ్యనే ప్యాచ్ వర్క్ అంటూ తూతూ మంత్రంగా రామన్నపేట మీదుగా వయా కక్కిరేణి నుండి ఎన్నారం వరకు చేశారు. అయినా అస్తవ్యస్తంగానే ఉంది. గుంతలు ఉన్నచోట వెంటనే ప్యాచ్ వర్కులు చేయాలి

రోడ్డు వెడల్పు ఏమోగానీ..ఉన్న రోడ్డునైనా బాగు చేయండి
బూడిద భిక్షం, మునిపంపుల



రోడ్డు వెడల్పు అయ్యేనాడు అయ్యే ఉన్న రోడ్డునైనా బాగు చేయండి. ప్రమాదకరమైన గుంతలమయంగా మారిన రోడ్డుతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రివేళ ప్రయాణించాలంటే ఇబ్బంది అవుతుంది. రోడ్డు వేసి సుమారుగా పదేండ్లవుతుంది.హెచ్చరిక బోర్డులు, మూలమలుపు సూచీలు లేకపోవడంతో ప్రమా దాలు జరిగి ప్రాణాలుపోతున్నాయి. వెంటనే నూతన రోడ్డు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి.

25న సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఫిబ్రవరి 25న వలిగొండలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ మండల స్థాయి నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ పరిధిలోని నారాయణగిరిలో ఆ పార్టీ శాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలిచ్చి అమలు చేయడం లేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వము కన్నా మేము అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా అదనంగా పెంచి ఇస్తామని చెప్పి అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వలిగొండలో నిర్వహిస్తున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మార్చి మాసంలో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోవు పోరాటాల గురించి, ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) ఇండియా మహాసభలో రూపొందించబోవు కర్తవ్యాలను కూడా ఈ సమావేశంలో చర్చిస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ , శాఖ కార్యదర్శి గూడూరు రాంరెడ్డి, సభ్యులు గూడూరు జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, సామల సత్తిరెడ్డి, కర్ణపు నారాయణ, గూడూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: ఈనెల 25న వలిగొండ మండల కేంద్రంలో సాయిగణేష్



ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ తెలిపారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆరుగ్యారంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చిందన్నారు.సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటివరకు ఒకటి రెండు హామీలు తప్ప మిగిలిన హామీలను అమలు చేసే దిశగా ప్రయత్నాలు జరపడం లేదన్నారు.రైతాంగానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, పెంచి ఇస్తామని చెప్పిన పెన్షన్, అనేక రకాల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందిదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయింపు విషయంలో గుండుసున్నాను మిగిల్చిందన్నారు.

సరికొత్త హంగులతో

యాదాద్రి రైల్వేస్టేషన్



హైదరాబాద్- కాజీపేట ప్రధాన నగరాల మధ్యన సమాదూరంలో ఉన్న ఆలేరు రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ పనులు పునరుద్ధరించబడుతున్నాయి.తెలంగాణ ప్రధాన నగరాలైన హైదరాబాద్ వరంగల్ మధ్యాహ్నం రైల్వేలైన్లు ప్రస్తుతం రెండు ఉన్నాయి.మరో అదనపు లైను వేసేందుకు రైల్వే అధికారులు కేంద్ర రైల్వే శాఖ ప్రణాళిక రూపొందిస్తుంది.అందులో భాగంగా తెలంగాణ ప్రాముఖ్య పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణం సమీపంలో ఉన్న రాయగిరి రైల్వేస్టేషన్ రూపురేఖలు మారుతున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా రైల్వే శాఖ పలు రైల్వేస్టేషన్లను ఆధునీకరిస్తోంది. ఇందులో భాగంగా యాదాద్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైల్వే ప్రయాణీకులకు సరికొత్త అనుభూతితో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా తెలంగాణలోని పలు రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా యాదాద్రి రైల్వేస్టేషన్‌ను పునర్ అభివృద్ధి చేస్తున్నారు.మొత్తం రూ.24.5 కోట్లతో యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి పనులను చేపట్టారు. దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లు కూడా ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే విడుదల కూడా చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు.యాదాద్రి రైల్వేస్టేషన్ పునర్ అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అప్పుడు రైల్వే శాఖ అధికారులతో సంబంధిత పనుల గురించి మాట్లాడుతున్నారు. పనులకు సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ట్విట్టర్ పోస్టులో షేర్ చేశారు.మొత్తం రూ. 24.45 కోట్లతో పనులు చేపట్టనుండగా.. ప్రస్తుతం 38 శాతం పనులు పూర్తయ్యాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.ఇప్పటివరకు కవర్ ఓవర్‌ప్లాట్ ఫామ్స్, కాలమ్స్‌తో పాటు పుర్లిన్స్ పనులు పూర్తయినట్టు కేంద్ర మంత్రి వివరించారు. న్యూ స్టేషన్ బిల్డింగ్, అదనపు ప్లాట్ ఫామ్స్ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా రైల్వే స్టేషన్ ముఖద్వారాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తారు. ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాలను ఈ స్కీమ్ లో భాగంగా ఏర్పాటు చేయనున్నారు. స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ల్యాండ్ స్కేపింగ్ వంటి వాటిని అభివృద్ధి చేస్తారు. పార్కింగ్ కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఆ దిశగా పనులు కొనసాగుతున్నాయి. దేశంలోని రైల్వేస్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకాన్ని ప్రారంభించింది. రైల్వే స్టేషన్ల అప్ గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో ఒకటిగా యాదాద్రి రైల్వే స్టేషన్ ఉంది.యాదాద్రీశుడి ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఈ స్టేషన్ పునర్ నిర్మాణపనులు పూర్తయితే ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

మర్రిగూడ మండలంలో

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలో మొత్తం 18 గ్రామపంచాయతీలు ఉన్నాయి.మండల వ్యాప్తంగా రైతు భరోసా కింద 13436 మంది రైతులు ఉన్నారు.ఇప్పటివరకు 6621 మంది 3ఎకరాలు ఉన్న రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అయ్యాయని 50శాతం రైతు భరోసా పూర్తయిందని,అదేవిధంగా మండల వ్యాప్తంగా 80శాతం మంది రైతులకు రేషన్ కార్డ్ ఆధారంగా 2 లక్షల లోపు రుణమాఫీ జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి హేమలత తెలిపారు.రెండు లక్షల పైన రుణమాఫీకి తమకు ఎలాంటి అప్డేట్ లేదని పేర్కొన్నారు.ఏపీజీవీబీ బ్యాంకు మినహా అన్ని బ్యాంకులలో రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని ఏపీజీవీబీ,టీజీబీ(తెలంగాణ గ్రామీణ బ్యాంక్)గా మార్పు చెందిన కారణంగా రుణమాఫీ ప్రక్రియ కొంత ప్రాసెస్ లో ఉందన్నారు. రెండు దఫాలుగా రైతుబంధు సాయం అందక పెట్టుబడి ఖర్చులు పెరగడంతో రైతులు రైతు భరోసా కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.



సకాలంలో రైతు భరోసా ఇవ్వాలి
ఏర్పుల మల్లమ్మ (లెంకలపల్లి,మర్రిగూడ)

నాకు 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది.గత సంవత్సరం నుండి రెండు దఫాలుగా రైతుబంధు సాయం అందక పెట్టుబడులకి ఇబ్బంది అవుతుంది.ఇప్పటికీ రైతు భరోసా సాయం అందలేదు.ప్రభుత్వం జాప్యం చేయకుండా సకాలంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలి.



లిస్టులో పేరు ఉన్న మాఫీ కావటం లేదు
కొలుగూరి రఘుపతి (మేటి చందాపురం,మర్రిగూడ)


మా భార్య కొలుగూరి ప్రేమలత కు146000 రూపాయలు గ్రామపంచాయతీ నోటీస్ బోర్డుపై అంటించిన రుణమాఫీ లిస్టులో పేరు ఉన్న మాఫీ కావటం లేదు.బ్యాంకు వద్దకు వెళ్తే రుణమాఫీ అమౌంట్ ఖాతాలో జమ కాలేదని చెప్తున్నారు.లిస్టులో పేరు ఉన్న అమౌంట్ జమ ఎందుకు కావటం లేదనేది అర్థం కావటం లేదు.



రైతు భరోసా,రుణమాఫీ పై స్పష్టత లేదు
ఏర్పుల యాదయ్య (సీపీఐ(ఎం) మండల కార్యదర్శి,మర్రిగూడ)

రైతు భరోసా,రుణమాఫీ పై ప్రభుత్వానిది ఒక స్పష్టమైన ప్రకటన లేదు.పథకాల అమలులో జాప్యం జరుగుతుంది. మండలంలో రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు.పెట్టుబడులు పెరగడంతో రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు.రైతు భరోసా,రుణమాఫీ ఒక క్రమ పద్ధతిలో జరగటం లేదు.కొంతమందికి రైతులకు జమాయితున్నాయి కొంతమందికి కావటం లేదు.రైతు భరోసా త్వరగా అంది,రుణమాఫీ పూర్తిస్థాయిలో జరిగేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అరకొరగా...
రైతు భరోసా..!



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడిగా రైతు భరోసాను ఇస్తాం.. రైతులను రాజులుగా చేస్తాం ..అని ప్రకటించింది. యాసంగి పంట కోసం ఇప్పటికే మూడు ఎకరాల వరకు ఉన్న రైతులకు విడతల వారీగా రైతు భరోసాను వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రకటించినప్పటికీ కొంతమందికి మాత్రమే రైతు భరోసా వేస్తున్నారు తప్ప రైతన్నకు అండగా ఉండేందుకు పెట్టుబడి సహాయం అందలేదని విమర్శలు వస్తున్నాయి. ఈక్రమంలో ప్రభుత్వం మూడు ఎకరాల వరకు రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పినప్పటికీ ఇంతవరకు పూర్తిస్థాయిలో రైతులకు అందలేదు. ఇంకా యాసంగి పంట పెట్టుబడి కోసం బయట అప్పులు చేసి ప్రభుత్వం నుంచి ఆసరా అందుతుందని రైతు భరోసా దక్కుతుందని రైతన్న ఎదురుచూపుల్లోనే ఉన్నారు. సైట్ పనిచేయక రైతుకు ఎంతవరకు అందిందనే సమాచారం సైతం అంతు పట్టడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

- నేటికి అందని పంట పెట్టుబడికి సహాయం
- కొంతమంది రైతులకు ఎకరం, అరెకరం వరకే డబ్బులు పడిన వైనం
- రెండు ఎకరాల వరకు కూడా పడని వైనం పెట్టుబడి కోసం రైతుల ఎదురుచూపులు

నల్లగొండ జిల్లాలో 33 మండలాలకు గాను రైతు భరోసా వివరాలు..

నల్లగొండ జిల్లాలో 276694 మంది రైతులకు రూ 2024872111. పంట పెట్టుబడి సహాయంగా ఖాతాలలో జమ చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో..

2,81,464 రైతులకు 2,53,407 మంది రైతులు బ్యాంకు వివరాలు ఇచ్చారు. ఇప్పటివరకు 1,50,521 మంది రైతులకు 12 కోట్లా 6లక్షల74 వేల, 615 కోట్ల రూపాయలు పంపిణీ.

సూర్యాపేట జిల్లా లో..

సూర్యాపేట జిల్లాలో నాలుగు ఎమ్మెల్యే నియోజకవర్గం పరిధిలో హుజూర్‌నగర్‌లో మొత్తం రైతులు 89089 ఉండగా 49638 మంది రైతులకు రూ 299033890 పంట పెట్టుబడి కోసం ఖాతాలో జమ అయ్యింది.

కోదాడలో మొత్తం రైతులు 79,271 మంది ఉండగా 41,542 రైతులకు పెట్టుబడి కోసం ఖాతాలో రూ 2,99,033,890 జమ అయ్యింది.

సూర్యాపేట నియోజకవర్గంలో మొత్తం రైతులు 69,990 మంది ఉండగా 34,994 మంది రైతులకు రూ .23,84,77,860 ఖాతాలో జమ అయ్యాయి.

తుంగతుర్తి నియోజవర్గంలో 65567 మంది రైతులు ఉండగా 32,028 మందికి రూ.23,31,26,882 ఖాతాలోజమ అయ్యాయి.

మద్దిరాల మండలంలో

రైతు భరోసా అందేదెప్పుడు

నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు పన్నెండు వేలు ఇస్తామని చెప్పి ఏసంగి పంట వేసి రెండు నెలలు దాటినా ఇప్పటి వరకు చాల మంది రైతులకు రైతు భరోసా అందనే లేదు. మండలంలో సాగు చేసిన భూమి 23,863 ఎకరాలు, మొత్తం రైతులు 9421మంది, రైతు భరోసా పడ్డ రైతులు 5362మంది, ఇంకా 40శాతం మంది రైతులకు రైతు భరోసా పడలేదు. ప్రభుత్వం ముందుగా విడుతల వారీగా అందిస్తామని చెప్పి నేటి వరకు మూడు ఎకరాల లోపే పడ్డాయి అవి కూడ కొంత మంది రైతులకు అందలేదు బ్యాంకు లోకి వెళ్లి బ్యాంకు అధికారుల ను అడగగా మీ ఎకౌంట్ లో డబ్బులు జమ కాలేదని వ్యవసాయ అధికారుల ను అడగని చెపుతున్నారు. మండల వ్యవసాయ అధికారిని అడుగుతే త్వరలోనే జమ అవుతుంది అని అంటున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఎదురు చూడాలో.. రైతు భరోసా విషయం లో రైతులు మాత్రం నిరుత్సానికి గురి అవుతున్నారు.



ఇంతవరకు రైతు భరోసా పడలేదు
రైతు వల్లపు మల్లయ్య:

పంటలు వేసి నెలలు గడుస్తున్నా రైతు భరోసా సహాయం మాత్రం నేటి వరకు అందలేదు. త్వరగా అందజేస్తే ఎంతో కొంత భరోసా ఉంటుంది..

రామన్నపేట మండలంలో

రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నాం

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగు పెట్టుబడి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పెట్టుబడి నిధులను మూడెకరాల వరకు విడుదల చేశామని మంత్రి ప్రకటించడం పట్ల రైతాంగల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రైతు భరోసా డబ్బులు ఎప్పుడు పడతాయా సెల్ ఫోన్లలో మెసేజ్లు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తూ ఉన్నారు. మండలంలో 17,919 మంది రైతులు ఉండగా 17,031 రైతు భరోసాకు అర్హత పొందారు. ఇప్పటివరకు మూడు ఎకరాల లోపు ఉన్న 8,678 మందికి సుమారు రూ.5.62 కోట్లు రైతు ఖాతాల్లో జమయ్యాయని ప్రభుత్వం లెక్కలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో కొంతమంది రైతు ఖాతాల్లోకి ఇంకా డబ్బులు జమకాకపోవడంతో కొంత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. అధికారుల వద్ద కూడా స్పష్టత లేకపోవడంతో నిరాశ గురవుతున్నారు.



ఇంకా పడలే.. ఎప్పుడు పడుతుందో..
సోమనబోయిన దుఃఖేందర్, రైతు, కక్కిరేణి

నాకు కక్కిరేణి గ్రామ శివారులో పావుతక్కువ మూడెకారల సాగు భూమి ఉంది.మూడెకరాల లోపు రైతులకు రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం చెబుతున్న నాకు ఇంతవరకు పడలే.. ఎప్పుడు పడుతుందో దానికోసం ఎదురు చూస్తున్న. కొంతలో కొంతైనా ఆసరా ఉంటుందనుకున్నా ప్రభుత్వం రైతులు ఎదురు చూడకుండా భరోసా డబ్బులు వేయాలని కోరుకుంటున్నా. కొందరేమో మెసేజ్ వచ్చింది కానీ నా ఖాతాలో డబ్బులు జమ కాలేదు.అంతా అయోమయంగా ఉంది.



నాకు రెండెకరాలే ఉంది..
గొరిగె సైదులు, రామన్నపేట

నాకు రామన్నపేటలో రెండు ఎకరాల భూమి ఉంది. ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు పడలే. గతంలో రైతు బంధు పథకం కింద డబ్బులు అన్నిసార్లు పడ్డాయి. సంవత్సరంలో రెండు రైతుభరోసా పోయింది. ప్రభుత్వం మూడెకరాల లోపు వారికి వేశారు.నాకు రెండు ఎకరాలే ఉంది, అయినా పడలే. బ్యాంకుల చుట్టూ తిరుగుతూ వివరాలు తెలుసుకుంటున్న...



రైతు భరోసా డబ్బుల గురించి ఎవరు ఏమి చెప్పడం లేదు.
ఏనుగు యాదమ్మ మహిళా రైతు, దుబ్బాక

రైతు భరోసా డబ్బుల గురించి ఎవరిని అడిగినా సరైన సమాధానం చెప్పడం లేదు. బ్యాంకుల చుట్టూ వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగిన సరైన సమాధానం చెప్పడం లేదు పడతాయి పడతాయి పడతాయి.ఎప్పుడు పడతాయో తెలవడం లేదు. నాకు దుబ్బాక గ్రామంలో పావు తక్కువ మూడెకరాల భూముంది. వరి నాటేసిన, పొట్ట దశలో ఉంది. పెట్టుబడి కోసం అప్పు చేయాలా లేక రైతు భరోసా పడుతుందా అని చూస్తున్న.సెల్‌ఫోన్‌లో మెసేజ్ చూడాలంటుంద్రు. ఎట్లా చూడాలో తెలియక అందరిని అడుగుతున్నా.

నేరేడుచర్ల మండలంలో

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని రైతుల సంఖ్య 12,596 మంది ఉండగా 11,972 మంది బ్యాంక్ డీటెయిల్స్ సహ రైతు భరోసా కొరకు అప్డేట్ చేయించుకున్నారు. వీరిలో ఇప్పటివరకు రైతు భరోసా నిధులు పడ్డ రైతులు 8432 మంది కాగా, రైతు భరోసా పడని రైతుల సంఖ్య 3,540 మంది ఉన్నారు. రైతులు మూడు ఎకరాల నుండి ఆ పైన భూమి కలవారికి మాత్రమే రైతు భరోసా పడలేదని మండల వ్యవసాయ అధికారి ఎస్ కే జావేద్ తెలిపారు. మండలంలో ఇప్పటివరకు ఏడుకోట్ల 58 లక్షల పదహారువేల252 రూపాయలు రైతుల ఖాతాలో పడ్డ రైతు భరోసా నిధులని తెలిపారు.



రైతు భరోసాతో రైతాంగానే ఆదుకోవాలి
- రైతు దొండపాటి నరేందర్‌రెడ్డి

నాకున్న రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశాను. ప్రభుత్వం రెండు ఎకరాల లోపు వారికే రైతు భరోసా వేసింది. రెండెకరాలు దాటిన వారికి ఇంతవరకు రైతు భరోసా పడలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ ఖర్చులు అధికంగా ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోస అందించాలి.

నూతనకల్ మండలంలో

గత ప్రభుత్వంలో లేని సాంకేతిక లోపం ఇప్పుడు ఎలా వస్తుంది

రైతు పులుసు సతీష్ గౌడ్ , చిల్పకుంట్ల

నవతెలంగాణ-నూతనకల్



నాకు చిల్పకుంట్ల శివారులో ఎకరం 30 గుంటల సాగు వ్యవసాయ భూమి ఉంది. గత ప్రభుత్వం రైతుబంధు అమలు చేసిన నాటి నుండి నేటి వరకు పూర్తిస్థాయిలో ఒకేసారి తన ఖాతాలో జమ అయ్యేది కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎకరాకు 6000 రైతు భరోసా వేస్తానన్న ప్రకారం ఎకరం 30 గంటలకు గాను 10500 రూపాయలు రావలసినది. కానీ నాకు కేవలం 6150 మాత్రమే వచ్చాయి. ఈ ప్రభుత్వం వల్ల నాకు 4350 రూపాయల రైతు భరోసా నష్టం వాటిల్లింది .వ్యవసాయ అధికారుల సంప్రదించగా సాంకేతిక లోపంతో అలా పడుతున్నాయని త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని సమాధానం చెబుతున్నారు. ఇన్ని సంవత్సరాలు లేని సాంకేతిక లోపం ఇప్పుడు ఎలా వచ్చింది. దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే నిదర్శనం. అధికారుల వెంటనే స్పందించి సాగు విస్తీర్ణం ఉన్న భూమి మొత్తానికి ఒకేసారి రైతు భరోసా ఖాతాలో జమ చేయాలి.

ఒక్క సర్వేనెంబర్‌కు మాత్రమే రైతు భరోసా పడ్డాయి
రైతు గజ్జల శ్రీనివాస్‌రెడ్డి , చిల్పకుంట్ల



తమకు 4 ఎకరాల,12 గుడ్డల సాగు వ్యవసాయ భూమి ఉన్నది, 302 సర్వే నెంబర్లు లో 3.26 గుంటల విస్తీర్ణం 297 సర్వే నెంబర్లు లో 0.26 గుంటల విస్తీర్ణం కలదు. అందులో నాకు తక్కువ విస్తీర్ణం గల సర్వే నెంబర్లులో కేవలం 26 గుంటలకు 3900, రూపాయలు మాత్రమే ఖాతాలో జమ అయ్యాయి.. మిగిలిన 3 ఎకరాల 26 గుంటలకు గాను 21,900 రూపాయలు రైతు భరోసా రావాల్సి ఉంది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెట్టుబడి సహాయాన్ని అందించక అప్పుల పాలైతున్నాం. పంట పెట్టుబడి సమయానికి వానకాలం ఇవ్వలేదు .యాసంగి పంటకు కూడా ఇప్పటివరకు పూర్తి దశ పూర్తిస్థాయిలో రైతు భరోసా పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.

ఆలేరు మండలంలో

ఆలేరు మండలంలో పూర్తిస్థాయిలో అందని రైతు భరోసా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా అందలేదు. 75 54 మంది రైతులకు ఐదు కోట్లా 56 లక్షలా14,763 రూపాయలు వారి వారి ఖాతాలలో జమయ్యాయని మండల అధికారులు చెబుతున్నారు. 3360 మంది రైతులకు ఇంకా ఐదుకోట్లా 21 లక్షల రూపాయలు వారి వారి ఖాతాల్లో జమ కావాల్సి ఉంది.



రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నాం
రైతు మాధవరెడ్డి, ఆలేరు

రైతు భరోసా కోసం వెయ్యికండ్లతో ఎదురుచూస్తున్నాం. పొద్దున లేస్తే రైతులందరూ ఒకచోట చేరి రైతుబంధు డబ్బులు మీకు ఖాతాలో జమయ్యాయ అని తెలుసుకోవాల్సి వస్తుంది. రాత్రి పడ్డాయని ,పగలు పడ్డాయని చెబుతున్నారు. రాత్రి వేళలో డబ్బులు పడుతున్నాయని ప్రచారం చేస్తున్నారు. రాత్రి లేదు ,పొద్దున లేదు రైతుభరోసా ఎప్పుడు వేస్తారు తెలియట్లేదు. ప్రభుత్వం వచ్చాక రెండు దపాలుగా రైతుబంధు పడలేదు. యాసంగితో మూడో పంట అవుతుంది. కేవలం ఎకరం ఐదు గంటలు 10 గుంటలు చొప్పున ఉన్న వారికి మాత్రమే డబ్బులు పడ్డాయి. 2ఎకరాలు , రెండెకరాల పైబడి ఉన్నవారికి డబ్బులు వేస్తామన్నారు.ఇప్పటికీ వేయలేదు.

నేడు యాదాద్రికి సీఎం రేవంత్ రెడ్డి రాక

- లక్ష్మీనరసింహస్వామి వారి శ్రీ సుదర్శన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సంకల్పముతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రములోమొట్టమొదటి బంగారు తాపడముతో శ్రీ నసింహ అవతారములు, కేశవ నారాయణ మూర్తులు, గరుడ మూర్తులు మొదలగు దేవతా విగ్రహాలతో సుమారు 50.5 అడుగుల ఎత్తైన స్వర్ణ శోభిత విమాన గోపురమును శ్రీశ్రీశ్రీ వానమామలై మఠం 31వ పీఠాధిపతులు, శ్రీ మధుర కవి రామానుజ జీయర్ స్వామితో కలిసి నేడు ఆదివారం. రాష్ట్ర ముఖ్యమంత్రి వై రేవంత్ రెడ్డి స్వామివారికి శ్రీ స్వామి వారికి అంకితం చేయనున్నారు. ఈ సందర్భంగా స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాన్ని ఆలయ ఆచారం ప్రకారం నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి .ఎ.భాస్కరరావు పేర్కొన్నారు.

ఆర్జిత సేవలు నిలుపుదల

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట,లో ఆదివారం ఉదయం గం.11-54నిమిలకు శ్రీస్వామి వారి బంగారు విమాన గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం సందర్భంగాభక్తుల సౌలభ్యం , ఉత్సవ కైంకర్యముల నిర్వహణ దష్ట్యా స్వామి వారి బ్రేక్ దర్శనములు (ఉదయము, సాయంత్రము) రద్దు చేసినట్లు తెలిపారు. ఉ.గం.10గంటల నుండి దర్శనములు (ఉచిత, టికెట్) నిలుపుదల చేసినట్లు తెలిపారు. సంప్రోక్షణ మహోత్సవం దష్ట్యా శ్రీ స్వామి వారి నిత్యకళ్యాణం, పుష్పార్చనలు మొదలగు ఆర్జిత సేవలు నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు.ఉ.గం.9-00ని.ల నుండి కొండపైకి ఎలాంటి ప్రయివేటు అనుమతించబడవు. భక్తులు తమ స్వంత వాహనాలను కొండకిందనే పోలీసు వారు సూచించిన స్థలంలో పార్కింగ్ చేయాలని పేర్కొన్నారు. భక్తుల సౌలభ్యం దష్ట్యా 25 ఉచిత ఆర్టీసి బస్సులను నిరంతరాయంగా కొండపైకి నడిపించనున్నట్లు వెల్లడించారు.హెలిప్యాడ్ నిర్వహణ దష్ట్యా కొండకింద వాహన పూజలు నిలుపుదల చేసినట్లు ప్రకటించారు.

గిరిజనతండాలో నీటిశుద్ధి యంత్రం ఏర్పాటు

నవతెలంగాణ-పాలకవీడు



మండలంలోని డక్కన్ సిమెంట్స్ యాజమాన్యం పరిసర గ్రామమైన కొత్త తండాలో రూ.7 లక్షల వ్యయంతో తాగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రజారోగ్య, మౌలికవసతుల కల్పనలో భాగంగా, గ్రామస్తుల కోరిక మేరకు ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు యాజమాన్యం తెలిపింది. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, చీఫ్ జనరల్ మేనజర్ నాగమల్లేశ్వర్‌రావు పర్యవేక్షణలో ఈ ప్లాంట్ నిర్మాణం జరిపారు. ఈ వాటర్‌ప్లాంట్ ద్వారా సురక్షిత మంచినీరు గ్రామస్తులందరికో అందుబాటులో ఉంటుందన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యం బారిన పడకుండా కాపాడు కోగలుగుతామని తెలిపారు.తాగునీటి సమస్యను పరిష్కరించిన డక్కన్ సిమెంట్స్ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి



- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-బీబీనగర్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి ఉత్తీర్ణత శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశించారు. శనివారం మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల యొక్క హాజరు రిజిస్ట్రార్ తనిఖీ చేసి ఎంతమంది స్టాఫ్ ఉన్నారు, ఎంతమంది సెలవు వెళ్లారని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏం వండుతున్నారని అడిగి తెలుసుకుని వారికి మంచి భోజనం అందించాలని మంచి న్యూట్రిషన్ భోజనం పెడితేనే విద్యార్థులు జ్ఞాపకశక్తి పెరిగి మంచిగా చదువుతారని తెలిపారు. విద్యార్థులకు గణితంలో టేబుల్స్ బాగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాసులతో పాటు ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రయివేట్ పాఠశాలలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి చదివించి బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగయ్య,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి



ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ శనివారం కలిశారు.శాలువా కప్పి సన్మానించారు.

గొర్ల కాపరులకు దొడ్లు నిర్మించి ఇవ్వాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని వివిధ గ్రామాల్లో వీధికుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించి గొర్ల కాపరులకు దొడ్లు నిర్మించి ఇవ్వాలని గొర్రెల మేకలపెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో కోళ్ల ఫారం ఉన్నందున కోళ్ల వ్యర్థాలను రోడ్డుకు ఇరువైపులా వేసిన మూలంగా వీధికుక్కలు ఎక్కువయ్యాయన్నారు.తద్వారా వీధికుక్కలు గొర్లపై దాడులకు ఎగబడుతున్నాయని తెలిపారు.అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు.చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లిస్తూ దొడ్ల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లాంల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండారు శ్రీరాములు, మండల గౌరవ అధ్యక్షులు గంగాదేవి జంగయ్య, మండల కార్యదర్శి కడెం బీరప్ప, నాయకులు గణేష్ ,మధు, తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల అగ్నిప్రమాదంలో మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన షేక్ సలీమా కు రెండు చేతులు పూర్తిగా కాలిపోవడంతో ఆమెకు కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావుకు కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశాలు మేరకు కృషి చేస్తున్నామని తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.. శనివారం డీఎస్పీ రవి తాసిల్దార్ శ్రీనివాసరావు డిఆర్డిఓ అధికారి లు తాసిల్దార్ షేక్ సలీమా ఇంటికి వెళ్లి తమను పరామర్శించారు కుటుంబానికి నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయంను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, దివ్యాంగుల పెన్షన్ కు సంబంధించిన సదరం సర్టిఫికెట్ త్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆమె కుమార్తె షేక్ రిజ్వానా కు మిషన్ వాత్సల్య పథకం ద్వారా 4000 రూపాయలు ఆమె ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల వద్ద న్యాయవిజ్ఞాన సదస్సు స్టాలు

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరిలోని స్వర్ణగిరి, యాదగిరిగుట్ట ఆలయాల వద్ద న్యాయ విజ్ఞానసదస్సు స్టాల్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ ప్రారంభించారు. న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత న్యాయసేవలు, సలహాలు పొందవచ్చునని, 15100 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలియజేశారు.న్యాయసేవధికార సంస్థ కరపత్రాలను పంపిణీ చేశారు. స్వర్ణగిరి నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శంకర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజశేఖర్, నాగరాజు, యాదగిరిగుట్టలో చీఫ్ లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ జైపాల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంచినీటి ఇబ్బందులను తీర్చాలి

నవతెలంగాణ-మునగాల

మండలంలోని రేపాల గ్రామంలో నెలకొన్న మంచినీటి ఇబ్బందులను తొలగించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తుమ్మా సతీష్‌శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.20 రోజులుగా తాగునీరు లేక గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోపోవడం శోచనీయమన్నారు.గ్రామ ప్రజలు ట్రాక్టర్లు,బైకులు, సైకిల్ ద్వారా దూరప్రాంతం నుండి నీళ్లు తెచ్చుకుంటున్నారని తెలిపారు.ఈ విషయమై అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేదన్నారు.వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో మండల కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

రెంటాల సోమయ్య ఆశయాలు మరువలేనివి

- హైకోర్టు పీపీ పల్లె నాగేశ్వరరావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రెంటాల సోమయ్య ఆశయాలు మరువలేనివని హైకోర్టు పీపీ పల్లె నాగేశ్వర్‌రావు అన్నారు.పట్టణ పరిధిలోని గోవిందపురంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన రెంటాల సోమయ్య కుటుంబాన్ని హైకోర్టు పీపీ పల్లె నాగేశ్వరరావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య శనివారం పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెంటాల సోమయ్య ఆశయాలు మరువలేనివన్నారు.ఆయన చేసిన సేవా కార్యక్రమాలు గుర్తుంటాయన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్,కందుల గోవిందు, మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు ఇట్టిమల్ల బెంజిమెన్ ,రాంబాబు, వినోద్, విమెన్ తదితరులు పాల్గొన్నారు.

వసుధైక కుటుంబంతో మమతల దీపాలు వెలిగించిన పినాకిల్

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో వసుధైక కుటుంబం మాది, జగమంతా కుటుంబం మాది మరియు గ్రాండ్ పేరేంట్స్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నేటి బంధుత్వాలు నేడు తెగిన గాలిపటాలు భేషజాల సుడిగాలికి కొట్టుకు పోతున్న కాగితాలు ఆర్థిక సంబంధాల అడకత్తెరలో ముక్కలౌతున్న పోకచెక్కలుగా మారాయి. అందుకే హృదయంతో స్పందించి, మనసులో మదించి, ఆలోచనల అగ్ని కణం రగిలించి అక్షర లక్షలతో ముందుకు సాగుతున్నది పినాకిల్ పాఠశాల ఈ సందర్భంగా పినాకిల్ విద్యా సంస్థల అధినేత ఎస్.కె మదార్ మాట్లాడుతూ అనుబంధాల లోగిలి, రక్త సంబంధాల వాకిలి, ప్రేమానురాగాల కౌగిలి, మానవత్వానికి మనిషి జీవితానికి పేగుబంధానికి ప్రేమానురాగాలకి, రక్తబంధానికి నిదర్శనం మన బంధుత్వాలు, కుటుంబ వ్యవస్థ రోజు రోజుకు నశించిపోతుందని అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభతో సాంస్కృతిక కార్యక్రమాలను అలరించారు. అనంతరం తమ అమ్మమ్మ, నానమ్మ తాతయ్యలను తమ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, శ్రేయోభిలాషులు, పురప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే హమాలీలకు కూలి రేట్ల పెంపు

నవతెలంగాణ-భువనగిరి

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు లారీ దిగుమతి కూలి రేట్లు పెరిగాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. శనివారం భువనగిరి ఎం. ఎల్. ఎస్ పాయింట్ గోడౌన్ వద్ద స్టేజ్ వన్ లారీ బియ్యం దిగుమతి కూలి రేట్లు పెంచాలని శనివారం స్టేజ్ వన్ కాంట్రాక్టర్ మరియు ఏఐటీయూసీ నాయకులతో చర్చలు జరపారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రస్తుతం టన్నుకు చెల్లిస్తున్న రూ.35/- లారీ మామూలను రూ. 40 కు పెంచడం జరిగిందన్నారు. ఈ నూతన రేట్ల ఒప్పందం 1 ఫిబ్రవరి 2025 నుండి అమల్లోకి వస్తుందన్నారు. ఫిబ్రవరి 2027 వరకు ఈ ఒప్పందం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, భువనగిరి, చౌటుప్పల్, రామన్నపేట పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, పాపగళ్ల శంకరయ్య, బండ స్వామి నాయకులు ముడుగుల స్వామి, ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కరుణాకర్, వంశీ, కిష్టయ్య పరశు రాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, పాల్గొన్నారు.

బాలసభలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

నవ తెలంగాణ-మోటకొండూర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోటకొండూర్‌లో బాలసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం అనే అంశంగా తీసుకొని 6నుండి 10వ తరగతి విద్యార్థులు పద్యాలు, పాటలు, నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఆచంట భాగ్యశ్రీ, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అండాలు, సుధారాణి, రాజశేఖర్‌రెడ్డి, విశ్వరూపం, మల్లేశం, శ్రవణ్‌కుమార్, రమేష్, శ్రీలత రేణుక పాల్గొన్నారు.

శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి వార్షికోత్సవం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలోని శ్రీ పార్వతి సమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామీ అనుబంధ దేవాలయంలో ఈ నెల 25,26 న వార్షికోత్సవంలో బాగంగా స్వామీ వారి కల్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహనబాబు శనివారం తెలిపారు. అనంతరం ఆలయ పరిధిలో కిరాణా సామాన్లు సరఫరా చేయుటకు మార్చి 3 వ తేదీన సీల్డ్ టెండర్ దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్‌లో టెండర్ వేయడానికి ప్రక్రియ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మిగతా వస్తువుల సరఫరా చేయడానికి ఆలయ పరిధిలో మార్చి 4 వ తేదీ నిర్ణయించామని ఆసక్తి గల వారు సకాలంలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థులు మాదకద్రవ్యాల భారిన పడొద్దు - ఎస్ఐ నరేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఎస్ఐ నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశానుసారం మండలంలోని తుంగపాడు మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడవద్దని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మైనర్లు వాహనాలు నడపవద్దని అన్నారు. అదేవిధంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్, మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా, బాల్య వివాహాలు వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ తబిత, హెూంగార్డు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజపేట మండలంలో అక్రమంగా మట్టి, ఇసుక, బియ్యం తరలింపు

చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం
అక్రమ దందా వెనక పలు పార్టీల, పెద్దలహస్తం!

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలంలో ఆ అక్రమ ఇసుక, మట్టి, బియ్యం దందా రోజురోజుకు వివిధ పార్టీల పెద్దల మద్దతుతో పెరిగిపోతూనే ఉంది.రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ వ్యాపారం అధికారుల పోలీసుల నిర్లక్ష్యంతో 'మూడు పువ్వులు ఆరు కాయలు' అన్నట్టుగా విరాలజిల్లుతోంది. అదేమిటని అడిగిన వారు బెదిరింపులకు గురవుతున్నారు. లక్షల రూపాయల నుండి కోట్ల రూపాయల వరకు ఈ దందా నిత్యం కొనసాగుతూనే ఉంది.బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో నరసింహులు గుట్ట అక్రమ మట్టి తరలింపుతో సగం మాయమైపోయింది. కానీ ఇప్పటివరకు రెవెన్యూ మైనింగ్ అధికారులు ఒక్క ట్రాక్టర్ మట్టి అనుమతి కూడా ఇవ్వలేదు. సర్వే నెంబర్ 216 లోని పోరంబోకు మట్టిగుట్ట దొంగల చేతిలో కరిగిపోతూ వస్తుంది. ఇంకే కాకుండా మండలంలోని పలు గ్రామాలలో ఇసుక రవాణా ఇష్టం వచ్చినట్లుగా జరుగుతుంది. చెక్ డ్యాములు నీటి ప్రవాహం లాంటివి ఇవేవీ అక్రమ ఇసుక దందా చేసే వారికి కనబడడం లేదు. అటు రెవెన్యూ ఇటు పోలీసు యంత్రాంగం ఇసుక వ్యాపారస్తులకు మద్దతు పలుకుతున్నట్లుగానే కనిపిస్తుంది.పీడీఎస్ బియ్యం దందా 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతినెల జోరుగా సాగుతోంది. రేషన్ షాపుల వద్ద ఇంటింటికి తిరుగుతూ పది రూపాయలకు కిలో చొప్పున బియ్యాన్ని కొనుగోలు చేసి ద్విచక్ర వాహనంలో ప్రత్యేక స్థలంలో డంపు చేసి అర్ధరాత్రి వేళలో టాటాఏసీలలో డీసీఎంలలో ఇతర ప్రాంతాలకు విక్రయిస్తూ బియ్యం మాఫియా చూస్తుండగానే జరుగుతుంది. వీటితోపాటు బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయం చెప్పనలవిగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎంజి యూనివర్సిటీలో శనివారం తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎస్టిఐ ఇలా పై విద్యార్థులకు 24, 25 తేదీల్లో రెండు రోజుల అవగాహన కార్యక్రమ పోస్టర్ను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుసేన్ తన ఛాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన అవసరమని, వారి ద్వారా గ్రామాల్లో మరింత చైతన్యపరచవలసిన అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టార్ ఆచార్య అలవాల రవి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి, పివోలు డా రామచంద్రుడు, డా నీలకంఠం శేఖర్, డా.ఆనంద్, డా. వై శ్రీనివాస్ రెడ్డి, హరి పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు హాజరైన వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ పుట్టినరోజు వేడుకలకు శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

జెరిపోతుల భరత్ పుట్టినరోజు మైనార్టీ నాయకుడు సమ్మద్ ఆధ్వర్యంలో స్థానిక ఆదరణ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ. ఐత రాజు వెంకన్న. బోడ శంకర్.సంపత్. కరీం ఖాన్, రఫీ, లతీఫ్, గౌస్ జిల్లా చిన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో క్షీరాదివాసం

నవతెలంగాణ-హాలియా

హాలియాలోని శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలలో భాగంగా నాలుగో రోజు నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్, త్రిశతాదిక ప్రతిష్టాచార్యుల, రేపల్లె బృందం , సపతి ప్రసాద్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తమ ఇంటి ఆడపడుచుల ద్వారా తీసుకొచ్చిన నీటిని జలాధివాసంలో ఉంచిన స్వామికి పోశారు. సుమారు 4 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్, పారిశ్రామిక వెత్త చిట్టిపోలు యాదగిరి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, కుందూరు వెంకట్ రెడ్డి, కార్యదర్శి వర్కాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, పేలపూడి బాలకృష్ణ, కంప్యూటర్ నరేష్, రాజా రమేష్ యాదవ్, వెంపటి శ్రీనివాస్, నిమ్మల లక్ష్మారెడ్డి,వీరమల్ల శ్రీనివాస్ కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నెర్మటి వెంకట్ రెడ్డి, వీరమల్ల కృష్ణయ్య , తరి రాము,కుక్కడప్ప రమేష్, నులక వెంక రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్, సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాస్, బందిలి పెద్ద సైదులు, చెన్నయ్య, మంచుకొండ శ్రీనివాస్, రాజు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ జల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో సాగునీటి కోసం శనివారం శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి ఆవరణలో శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి మండల ఉపాధ్యక్షులు చీకూరి ఈదయ్య, వేన్‌రెడ్డి మోహన్‌రెడ్డి అధ్యక్షతన రైతుల సమావేశం నిర్వహించారు.సమావేశంలో సాగునీటి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల జల సాధన సమితి ఉపాధ్యక్షులు ఈదయ్య, మోహన్‌రెడ్డిమాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో తంగడపల్లి గ్రామం చాలా పెద్దదన్నారు.ఈ గ్రామంలో ఉన్న చెరువు సుమారు 1000 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. ఒకసారి చెరువు నిండినట్లయితే వెయ్యి ఎకరాలలో పంట పండుతుందన్నారు.చింతలగూడెం గ్రామం వరకు సాగునీరు అందుతుందన్నారు.ఒకసారి చెరువు నిండినట్లయితే సుమారు మూడు సంవత్సరముల వరకు గ్రామంలో మంచినీటి కొరత ఉండేది కాదు. సాగునీరు సౌకర్యం ఉన్నట్లయితే అందరికీ పని దొరుకుతుందన్నారు.చెరువు సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుందని, చెరువు నిండినట్లయితే పీపుల్‌పహాడ్, దేవలమ్మ నాగారం గ్రామాల వరకు నీరు వస్తుంది. గ్రామంలో ఉన్న రైతులు ..నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షునిగా బొప్పిడి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశం, గౌరవ సలహాదారులుగా అరిగే బీరయ్య, సిలువేరు నరసింహ, ఉపాధ్యక్షులుగా గుండెబోయిన సత్యనారాయణ, బండి వెంకటేశం, ఎర్రబోతు శేఖర్ రెడ్డి, బుంగపట్ల రవి, సహాయ కార్యదర్శులుగా బొజ్జ వెంకన్న, ఎర్రబోతు శ్రీనివాస్‌రెడ్డి, ఇట్టగోని జంగయ్య, కోశాధికారి బొడ్డు రామదాసు, కార్యవర్గ సభ్యులుగా మిద్దెల రంగయ్య, కేతరాజు గోపాలు, గట్టు రామచంద్రం, అరిగే వీరస్వామి, జాల జంగయ్య, గంధంసిరి ఎల్లయ్య, కందుల పుల్లయ్య, చింతల గణేష్, అంతటి విష్ణు, సిలివేరు యాదయ్య, సిలివేరు జంగయ్య, జాల నరసింహ, కందుల సత్తయ్య, సొప్పరి శంకరయ్య, గట్టు లింగస్వామి, సోప్పరి అంజయ్య, బుట్టి లలిత, బుట్టి లక్ష్మమ్మ ఎన్నికయ్యారు.

మండలానికి అక్కరకు రాకుండా వృథాగా పోతున్న నీరు

పొట్టిమర్రి వాగు ప్రవాహంలో అర్ధనగ్న ప్రదర్శనతో జేఏసీ

నవతెలంగాణ-రాజపేట

ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీని నెరవేర్చకుండా రాజపేట మండలానికి మొండిచేయి చూపుతూ రైతుల, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్ అన్నారు.15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులు నింపుతానని కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పి వృధాగా నీటిని కిందికి వదులుతున్నారని జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లతో కలిసి జస్వంత్ విమర్శించారు. శనివారం రాజపేట మండలం పొట్టిమర్రి వాగు నీటి ప్రవాహంలో అర్ధం నగ్న ప్రదర్శన చేస్తూ రైతులతో కలసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీలకతీతంగా నమ్మి ఓట్లు వేసిన రైతులను ప్రజలను మోసం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్,బీజేజీ జలసాధన సమితి రైతులు, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, కోయ మధు, కుమ్మరి లక్ష్మణ్, పాండవుల భిక్షపతి, బీరయ్య మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, దిడ్డి నర్సింలు, పాముకుంట మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు పల్లె సంతోష్, ఆత్మ చైర్మన్ మేక వెంకటేశ్వర్ రెడ్డి, బిళ్ళకుదురు రాజు, మదర్‌డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కృష్ణ, మాజీ సర్పంచి నరసయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- కేతపల్లి

కేతపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామంలో ఇటీవల వడ్డే జానయ్య తండ్రి గోపయ్య. వడ్డే అచ్చమ్మ భర్త సైదయ్య, వడ్డే జానయ్య తండ్రి నరసయ్య లు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి కోట పుల్లయ్య ఆధ్వర్యంలో శనివారం ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ నర్మదా నాగేశ్వరావు,గ్రామశాక అధ్యక్షుడు కోట శ్రీనయ్య,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బుద్దె గణేష్, తదితరులు పాల్గొన్నారు.